



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com






సంపుటి : 17 సంచిక : 174 | 02-08-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00


## పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలి

### సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

**సీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉప యోగపడతాయని తెలం గాణ సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వార్షికో త్సవాల్లో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ ప్రసం గించారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.**

తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముం దుంటారని చెప్పారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూ డదని నిర్ణ యించుకున్నానని, ఎవరైనా బాగా నమ్మితేనే.. మోసం చేస్తారని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు ఉప్పులాంటి వారు. .ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని, సమస్యలు పరిష్కారం కోసం కమ్యూనిస్టులు పోరాడతారని ప్రశంసించారు. 2024 లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిదంటే కారణం కమ్యూనిస్టులేనని, సమస్యలను కమ్యూనిస్టుల ప్రజల్లోకి తీసుకెళ్లడం వల్లే తాము అధికారంలోకి వచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...



- పాకిస్థాన్‌కు మాత్రం తగ్గింపు
- పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్
- 10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్
- భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్
- పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు.

వార్త 2లో




## నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

- ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ
- సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక
- అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన

వార్త 2లో

నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది.

## హైకోర్టులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

ప్రజాప్రతినిధుల కోర్టులో నమోదైన కేసును కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

గత ఏడాది ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత ఫిర్యాదు

కేసును కొట్టి వేయాలని హైకోర్టును ఆశ్రయించిన ముఖ్యమంత్రి

వార్త 2లో



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన ఒక కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల స్పందించిన కడియం

- స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న కడియం శ్రీహరి
- ఉప ఎన్నికలు నిర్ణయించేది కేటీఆర్ కాదు.. ఎన్నికల సంఘమని వెల్లడి
- పదేళ్లు పార్టీలను, ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్నారని విమర్శ

వార్త 2లో



పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

## మేం చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా?..

అమెరికాపై మండిపడ్డ చైనా

రష్యాతో వాణిజ్య సంబంధాలపై అమెరికా ఆంక్షలు

రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చరిక

వార్త 2లో



# 70 దేశాలకు అధిక టారిఫ్‌తో షాకిచ్చిన ట్రంప్...

పాకిస్థాన్‌కు మాత్రం తగ్గింపు

పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకం చేసిన ట్రంప్

10 శాతం నుంచి 41 శాతం వరకు సుంకాలను పెంచిన ట్రంప్

భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్

పాకిస్థాన్‌కు 29 శాతం నుంచి 19 శాతానికి తగ్గింపు

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధిక సుంకాలను విధిస్తూ దాదాపు 70 దేశాలకు షాక్ ఇచ్చారు. అదే సమయంలో పాకిస్థాన్‌కు టారిఫ్‌ను తగ్గిస్తూ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను విధించే కార్యనిర్వాహక ఉత్తర్వులపై ఆయన సంతకాలు చేశారు. సిరియాపై అత్యధికంగా 41 శాతం టారిఫ్ విధించారు.వివిధ దేశాలపై టారిఫ్‌ను భారీగా పెంచారు. కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ప్రస్తుతం ఉన్న పది శాతానికి 40 శాతాన్ని జత చేశారు. భారత్‌పై 25 శాతం టారిఫ్ విధించిన ట్రంప్, పాకిస్థాన్‌పై పది శాతం తగ్గించారు. ఆ దేశంపై 29 శాతంగా ఉన్న పన్నును 19 శాతానికి తగ్గించారు. జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉత్ప త్తులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో వెల్లడిం చారు. పరస్పర సుంకాలను సవరించడానికి, వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి ఆగస్టు 1 వరకు ట్రంప్ గడువు ప్రకటించారు. ఈ సవరించిన టారిఫ్‌లు ఏడు రోజుల్లో అమల్లోకి రానున్నాయి. భారత్, కెనడా దేశాలకు చెందిన దిగుమతులపై విధించిన టారిఫ్ మాత్రం నేటి నుంచి అమల్లోకి వస్తుందని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

# నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల

ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ

సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక

అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు. పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్ద తు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు పట్ల స్పందించిన కడియం

స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామన్న కడియం శ్రీహరి

ఉప ఎన్నికలు నిర్ణయించేది కేటీఆర్ కాదు.. ఎన్నికల సంఘమని వెల్లడి

పదేళ్లు పార్టీలను, ఎమ్మెల్యేలను విలీనం చేసుకున్నారని విమర్శ

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాలపై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కడియం శ్రీహరి స్పందించారు. ఎమ్మెల్యేల అనర్హత అంశంలో స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మరో మూడు నెలల్లో ఎన్నికలు వస్తాయని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునివ్వడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఉప ఎన్నికలను నిర్ణయించేది కేటీఆర్ కాదని, ఎన్నికల సంఘమని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. పార్టీ ఫిరాయి ంపులపై మాట్లాడే నైతిక అర్హత కేసీఆర్ కు గానీ, కేటీఆర్‌కు గానీ లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లం ఘించిందే బీఆర్ఎస్ అని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పార్టీలను విలీనం చేసుకున్నారని, ఎమ్మెల్యేలను చేర్చుకున్నారని విమర్శించారు. ఉప ఎన్నికలు వస్తే తాను తిరిగి గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. స్పీకర్ నిర్ణయం కోసం తాము వేచి చూస్తున్నామని ఆయన తెలిపారు.

# హైకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట

ప్రజాప్రతినిధుల కోర్టులో నమోదైన కేసును కొట్టివేసిన ఉన్నత న్యాయస్థానం

గత ఏడాది ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేత ఫిర్యాదు

కేసును కొట్టి వేయాలని హైకోర్టును ఆశ్రయించిన ముఖ్యమంత్రి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన ఒక కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది.

ఏం జరిగింది?

గత ఏడాది జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై బీజేపీ నాయకుడు కాసం వెంకటేశ్వర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు తమ పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ ఆయన నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టులో పరువు నష్టం దావా వేశారు.బీజేపీ తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఆ సభలో అన్నారని వెంకటేశ్వర్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు, కేసు విచారణను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే కొందరు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసింది. రేవంత్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన ఆడియో, వీడియో క్లిప్పింగులను కూడా కాసం వెంకటేశ్వర్లు కోర్టుకు సమర్పించారు. ప్రజాప్రతినిధుల కోర్టులో కొనసాగుతున్న విచారణను నిలిపివేయాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, ఆయనకు అనుకూలంగా నేడు తీర్పు వెలువడింది.

# మేం చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా?..

అమెరికాపై మండిపడ్డ చైనా

రష్యాతో వాణిజ్య సంబంధాలపై అమెరికా ఆంక్షలు

రష్యాతో వ్యాపారం చేసే దేశాలపై భారీగా సుంకాలు విధిస్తామని హెచ్చరిక

అమెరికానే రష్యాతో భారీగా వ్యాపారం చేస్తోందని

విమర్శించిన చైనా

ఐక్యరాజ్య సమితిలో చైనా శాశ్వత ప్రతినిధి తీవ్ర విమర్శలు

హైద్రాబాద్ అక్షరకలం ప్రతినిధి

రష్యాతో వాణిజ్యం చేయొద్దంటూ ప్రపంచ దేశాలను హెచ్చరిస్తున్న అమెరికాపై చైనా తీవ్రంగా మండిపడింది. తమ హెచ్చరికలను పెడచెవిన పెడితే భారీగా ఆంక్షలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అమెరికా దుర్నీతిని చైనా ఎండగట్టింది. మిగతా దేశాల సంగతి పక్కన పెడితే.. రష్యాతో అమెరికానే భారీగా వాణిజ్య కార్యక లాపాలు కొనసాగిస్తోందని ఆరోపించింది. 'ఇతరులు చేస్తే తప్పు, మీరు చేస్తే ఒప్పా' అంటూ అమెరికాను నిలదీసింది. ఈమేరకు ఐక్యరాజ్య సమితిలో చైనా శాశ్వత ప్రతినిధి గెంగ్ షువాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాలపై భారీ మొత్తంలో టారిఫ్ లు విధిస్తామని డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రపంచ దేశాలను హెచ్చరించారు. దీనిపై గెంగ్ షువాంగ్ స్పందిస్తూ.. మిగతా దేశాల కన్నా అమెరికానే ఎక్కువగా రష్యాతో వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. ఉక్రెయిన్ కు కానీ, రష్యాకు కానీ తాము ఆయుధాలు సరఫరా చేయలేదని ఈ సందర్భంగా గెంగ్ షువాంగ్ స్పష్టం చేశారు. భద్రతా మండలిలో అమెరికా ప్రతినిధి చేసిన ఆరోపణలను తోసిపు చ్చారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఆ దేశాలతో సాధారణ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. అవి అంతర్జాతీయ చట్టాలకు లోబడే ఉన్నాయని, ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని వివరించారు. ఇతరులపై నిందలు వేసి బలిపశువులను చేయడం మానుకోవాలని అమెరికాకు ఆయన హితవు పలికారు. ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలకడానికి ఇదే సరైన సమయమని, రష్యా%-% ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు కృషి చేయాలని ట్రంప్ కు సూచించారు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి

సబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన



న్యూఢిల్లీ,

బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలై ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' పక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు– నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ

నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ

సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన

న్యూఢిల్లీ,

జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. ఈ క్రమంలో నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ పక్రియ అనివార్యమైంది. పార్లమెంటు– వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై ఆగస్టు 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్లు దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు– రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది.

ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. ఇందులో మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# మాలెగావ్ కేసులో కొత్త విషయాలు

ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ భగవత్ అరెస్ట్‌కు అప్పట్లో కుట్ర

మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ ప్రకటన

న్యూఢిల్లీ,

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ బాంబు పేలుళ్ల కేసులో నిందితులందరినీ ముంబయిలోని ప్రత్యేక కోర్టు నిర్దోషులుగా ప్రకటించిన క్రమంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నాటి యూపిఎ హయాంలో జరిగిన ఈ కేసులో సాధ్వి ప్రజ్ఞా ఠాకూర్‌పై నేరం మోపారు. తాజా తీర్పుతో ఆమెతో పాటు పలువురు నిర్దోషులుగా తీర్పువచ్చింది. ఈ క్రమంలో నాటి కేసు విచారణ బృందంలో ఉన్న మాజీ ఏటీఎస్ అధికారి మహబూబ్ ముజావ్ మాట్లాడుతూ కీలక ఆరోపణలు చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌ను అరెస్టు చేయాలని అప్పట్లో తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. దీంతో ఇప్పుడు ఈ విషయం సంచలనంగా మారింది. అంటే ఇదంతా కుట్రపూరితంగా సాగిందని తెలుస్తోంది. శుక్రవారం ముజావ్ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కేసు దర్యాప్తునకు సంబంధించి కొంతమంది వ్యక్తులను అరెస్టు చేయాలని తనకు ఆదేశాలు వచ్చాయని తెలిపారు. వారిలో రామ్ కల్సంగ్రా, సందీప్ దాంగే, దిలీప్ పాటిదార్‌తో పాటు– ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కూడా ఉన్నారన్నారు. అలాంటి ప్రభావం చూపే వ్యక్తిని అరెస్టు చేయడం అంటే అది తన శక్తికి మించిందన్నారు. ఈ కేసు దర్యాప్తు అధికారిగా ఉన్న పరమ్‌బీర్ సింగ్‌తో పాటు– మరికొంతమంది ఉన్నతాధికారులు ఈ ఆదేశాలను తనకు ఇచ్చినట్లు– ఆయన తెలిపారు. వారి సూచనల ప్రకారం.. తనకు సాయం చేసేందుకు రాష్ట్రం నుంచి దాదాపు పది మంది సిబ్బందిని సమకూర్చారన్నారు. నిధులు సమకూర్చడంతో పాటు– అధికారికంగా రివాల్వర్ కూడా జారీ చేశారని ముజావ్ తెలిపారు. అయితే, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించేందుకు నిరాకరించడంతో తనపై తప్పుడు కేసు పెట్టారన్నారు. ఆ తర్వాత వాటన్నింటిలో తాను నిర్దోషిగా బయటకు వచ్చినట్లు– వెల్లడించారు. మహారాష్ట్రలోని మాలేగావ్ ప్రాంతంలో 2008 సెప్టెంబరు 29న పేలుడు సంభవించింది. ఓ మసీదు సమీపంలో మోటార్ సైకిల్‌కు అమర్చిన బాంబు పేలడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 100 మందికి పైగా గాయపడ్డారు. అప్పట్లో ఈ కేసు పెను సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ప్రజ్ఞా ఠాకూర్, పురోహిత్‌తో పాటు– రమేశ్ ఉపాధ్యాయ్, అజయ్ రహీర్‌కార్, సుధాకర్ ద్వివేది, సుధాకర్ చతుర్వేది, సమీర్ కులకర్ణిలను ప్రధాన నిందితులుగా పేర్కొంటూ కేసు నమోదైంది. ఈ కేసుపై ముంబయిలోని ప్రత్యేక కోర్టులో గురువారం విచారణ జరగ్గా.. నిందితులందరి నీ నిర్దోషులుగా ప్రకటించింది. ఇదంతా ఒక ఎత్తయితే ముజావ్ చేసిన ప్రకటన ఇప్పుడు ప్రకంపనలు రేపనుంది.

# పేర్ని నానికి ఊరట

## 31 వరకు ఎలాంటి తొందరపాటు చర్యలు వద్దని ఆదేశం

**అమరావతి,**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి కోర్టులో ఊరట లభించింది.. ఈ నెల 31వ తేదీ వరకు పేర్ని నానిపై ఎటువంటి తొందరపాటు- చర్యలు తీసుకోవద్దని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తర్వులు పొడిగించింది.. మాజీ మంత్రి పేర్ని నాని ఇటీవల రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసులు నమోదు అయ్యాయి.. దీంతో, ముందస్తు రక్షణ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు నాని.. మరోవైపు, ఈ రోజు కేసు రీచ్ కాక పోవడంతో మధ్యంతర ఉత్తర్వులను పొడిగించాలని కోరారు పేర్ని నాని తరపు న్యాయవాదులు.. దీంతో, కేసు తదుపరి విచారణను ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు ఉత్తర్వులను పొడిగిస్తున్నట్టు- పేర్కొంది.. దీంతో, హైకోర్టులో మాజీ మంత్రి పేర్ని నానికి మరోసారి ఏపీ హైకోర్టులో ఊరట దక్కినట్టు- అయ్యింది..

# జువైనల్ హోం నుంచి ఐదుగురు బాలుర పరార్

**హైదరాబాద్,**

నగరంలోని సైదాబాద్ జైల్ గార్డెన్‌లోని జువెనైల్ హోం నుంచి ఐదుగురు బాలురు పరారయ్యారు. ఈనెల 21న రాత్రి ఈ ఘటన చోటుచేసుకోగా గురువారం వెలుగులోకి వచ్చింది. 16-17 ఏళ్ల వయసున్న వీరిలో ఇద్దరు ఏపీకి చెందినవారు కాగా.. ముగ్గురు తెలంగాణ వాసులు. రాత్రి భోజన సమయంలో సిబ్బంది కళ్లుగప్పి ఈ ఐదుగురు బాలురు గ్రౌండ్ ఫ్లోర్ నుంచి మొదటి అంతస్తుకి వెళ్లారు. వీరి కదలికలు సిబ్బందికి కనబడకుండా మరో ఇద్దరు అడ్డుగా నిల్చున్నారు. దీంతో పథకం ప్రకారం.. మొదటి అంతస్తులోని గేటు తాళం విరగొట్టి పైనుంచి దూకి పారిపోయారు. బాలుర పరారీపై సంబంధిత అధికారి ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వర్షాల వేళ గర్భిణికి అవస్థలు

## పురిటి నొప్పులు రావడంతో భుజాలపై వాగు దాటించిన పెద్దలు

**ములుగు**

సరైన రోడ్డు సౌకర్యం లేక గిరిజన గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న వైనం మరోటి వెలుగులోకి వచ్చింది. ఇక వర్షాకాలం వచ్చిందంటే చాలు వాళ్ల కష్టాలు వర్ణణాతీతం. గర్భిణిని ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు కుటుంబ సభ్యులుఆమెను ఎత్తుకుని వాగు దాటించారు.

ములుగు జిల్లా తాడ్వాయి మండలం బంధాల గ్రామపంచాయతీ పరిధి అల్లిగూడెం గ్రామానికి చెందిన గుమ్మడి కృష్ణవేణి అనే మహిళ నిండు గర్భిణి. ఆమెకు గురువారం తెల్లవారుజామున పురిటి నొప్పులు మొదలయ్యాయి. కుటు-ంబసభ్యులు, గ్రామస్థులు ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని వాగులో ఆ మహిళను భుజాలపై మోసుకుంటూ వెళ్లి వాగు దాటించారు. ఈ సీజన్‌లో ఆస్పత్రికి వెళ్లాలంటే సుమారు 30 కిలోమీటర్ల దూరం ప్రయాణించి మండల కేంద్రానికి వెళ్లాల్సిందే. అక్కడికి చేరుకోవాలంటే మాత్రం అల్లిగూడెం- నర్సాపూర్ మార్గమధ్యలో ఉన్న కిన్నెరసాని వాగు దాటాల్సిందే. ప్రభుత్వం ఇప్పటి-కై-నా స్పందించి ఈ వాగుపై వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

**విశాఖపట్టణం**

ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. విఫా తుఫాన్ అవశేషం కావడంతో బలపడుతుందని ఐఎండీ అంచనా వేసింది. 7.5కి.మీ వరకు అల్పపీడనం వ్యాపించింది. ఛత్తీస్‌ఘడ్ మీదుగా ద్రోణి, మరో ఉపరితల ఆవర్తనం ఆవరించింది. వచ్చే రెండు రోజులు ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తాయి. పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. తీరం వెంబడి గరిష్టంగా 60కి.మీ వేగంతో గాలులు వీస్తున్నాయి. పోర్టుల్లో 3వ నెంబర్ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. భారీ వర్షాలు కురిస్తాయి కాబట్టి కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరని హెచ్చరించారు. నీరు, కరెంటు- రెండూ కలిస్తే ప్రమాదం ఉంది. టీవీ, ఫ్రిజ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ప్లగ్‌ని తీసేయండి. లేదంటే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉంది. కొన్నిసార్లు వరదలపై అవగాహన ఉండదు. అయితే ఇంట్లోకి వర్షపు నీరు వచ్చే అవకాశం ఉన్నట్లయితే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం చాలా మంచిది. ఆహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీటిని నిల్వ చేసుకోవాలి.

# స్వతంత్రత కోల్పోయిన ఎన్నికల సంఘం

కర్నాటకలో చీటింగ్ ఆధారం తమవద్ద ఉంది
మీడియాతో విపక్షనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,**

రాజ్యాంగబద్ధ సంస్థ అయిన ఈసీ స్వతంత్రంగా తన పని తాను చేయడం లేదని కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. గురువారం పార్లమెంట్ ఆవరణలో రాహుల్ మీడియాతో మాట్లాడుతూ.. కర్ణాటకలోని ఒక నియోజకవర్గంలో ఈసీ చీటింగ్ చేసిందని.. ఇందుకు సంబంధించిన 100 శాతం ఆధారం తమ పార్టీ వద్ద ఉందని సంచలన వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలో మేం ఒక నియోజకవర్గాన్ని పరిశీలించగా.. వేల సంఖ్యలో అర్హత లేని కొత్త ఓటర్లను ఈసీ జాబితాలో చేర్చినట్లు- గుర్తించామని.. ఇందుకు సంబంధించిన ఆధారం తమ దగ్గర ఉందని ఆరోపించారు. కొన్ని నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు 45, 50, 60, 65, వేల మంది వరకు ఉంటున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బీహార్ లో కూడా ఇప్పుడే ఇదే విధమైన మోసానికి ఈసీ పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నికల సంఘానికి ఒక్కటే చెప్పాలనుకుంటు న్నానని.. ఈ తప్పుల నుంచి మీరు తప్పించుకోలేరు. ఒకవేళ మేం తప్పించుకుంటా మనుకుంటే అది మీ పొరపాటే. తప్పు చేసిన ఏ ఒక్క అధికారిని వదలిపెట్టమని హెచ్చరించారు రాహుల్ గాంధీ. బీహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ గురించి మీడియా ప్రశ్నించగా పై విధంగా రాహుల్ రియాక్ట్ అయ్యారు. రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ రియాక్ట్ అయ్యింది. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దని సూచించింది. ఎన్నికల పిటిషన్లపై న్యాయస్థానాల్లో తీర్పు వచ్చే వరకు వేచి చూడాలని చెప్పింది.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

## బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
## ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
## నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
## కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
## లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్,**


సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకోలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి నట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ఇన చాటిందన్న ప్రధాని


**న్యూఢిల్లీ,**

జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో



టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం







అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫూట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# విద్యార్థీ నీ హక్కులేవీ?

**తెలంగాణ రాష్ట్రం విద్యార్థుల పోరాటాల పునాదులపై నిర్మితమైంది. 1969 నాటి తొలి దశ ఉద్యమం నుంచి 2009లో మలి దశ ఉద్యమం దాకా ప్రత్యేక తెలంగాణ పోరాటానికి మూలస్తంభాలు విద్యార్థులే. కానీ, ఈ రోజు అదే విద్యార్థి లోకం నిర్లక్ష్యం, నిరాశ, నిస్పృహ, నిరుద్యోగం మధ్య కొట్టుమిట్టాడుతున్నది.2023లో నిరుద్యోగులకు ఎన్నో హామీలిచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కారు వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయడం లేదు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా యువత భవిష్యత్తును గాలికొదిలేసింది. నిరుద్యోగ భృతి కూడా ఇవ్వడం లేదు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల చావులు ప్రభుత్వ అసమర్థతను తెలియజేస్తున్నాయి. పాముకాట్లు, ఫుడ్ పాయిజన్, నీటి కొరత, శానిటైజేషన్‌పై నిర్లక్ష్యం గురుకుల విద్యార్థుల జీవితాలను హరిస్తున్నాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలోనూ సర్కారు నిర్లక్ష్యం చేస్తున్నది. పేద విద్యార్థుల కుటుంబాలు లక్షల్లో ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నాయి. గురుకులాల బోధనలో నాణ్యత లోపం కనిపిస్తున్నది. ఒకవైపు జాతీయ స్థాయిలో పోటీ పెరుగుతుంటే, మన విద్యా విధానం మాత్రం పాత పద్ధతుల్లోనే సాగుతూ వెనకబడు తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యార్థుల హక్కుల పరిరక్షణపై ప్రభు త్వానికి ఒక విధానమంటూ లేకుండాపోయింది.**

అబద్ధపు హామీలతోనే మభ్యపెడుతూ, సమయానుకూలంగా వాగ్దానాలను వాయిదా వేస్తూ వస్తున్నది. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీలు అటకెక్కాయి. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్వీ విద్యార్థి హక్కుల కోసం పోరాటానికి సిద్ధమైంది. ఇది కొత్తగా మేలుకోవాల్సిన సమయం. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. విద్యారంగంలో సమర్థవంతమైన మార్పు కోసం, ఉద్యోగ నోటిఫికేషన్ల విడుదల, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిబంధనల సవరణ, రెసిడెన్షియల్ విద్యాలయాల పునరుద్ధరణ, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలు కోసం పోరాటం చేయాలి.ఓ విద్యార్థి మేలుకో! నీవు నిద్రపోతే, నీ కలలను వేరే వారు దోచేస్తారు. నీవు మౌనంగా ఉంటే, నీ హక్కులు మట్టిలో కలిసిపోతాయి. నీవు గళమెత్తితే భవిష్యత్తు మారుతుంది. నీవు పోరాటానికి సిద్ధమైతే పాలకులు జవాబుదారీగా మారుతారు.రాష్ట్రంలో విద్యార్థుల హక్కుల కోసం బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్‌ఎస్వీ) ముందుకువస్తున్నది. ఒక సంఘటిత విద్యార్థి శక్తిగా మారాల్సిన అవసరం ఉంది. ఉద్యమాల చరిత్ర కలిగిన తెలంగాణ భూమిలో మరోసారి విద్యార్థి గళం మార్మోగాలి.

ఓ తెలంగాణ విద్యార్థి! నీ గళాన్ని వినిపించు!
నీ న్యాయం కోసం నువ్వే పోరాడాలి!
సంకేతాలు స్పష్టంగా ఇవ్వు.
'మా హక్కులు మా చేతుల్లోకి రావాలి'
'మేం చదివితేనే తెలంగాణ వెలుగుతుంది'
ఓ విద్యార్థి నీ హక్కులకై మేలుకో!

తెలంగాణ సాధనకు ఉద్యమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఒకప్పుడు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి ఆందోళనలు తెలంగాణ ఏర్పాటుకు వేదికయ్యాయి. 1969లో మొదలైన ఉద్యమం నుంచి 2014లో రాష్ట్ర స్థాపన వరకు విద్యార్థి సంఘాలే గొంతెత్తి నినదించాయి. అలాంటి పునాది ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు విద్యార్థుల పరిస్థితి ఏమిటి? ఉద్యోగ నోటిఫికేషన్లలో జాప్యం జరుగుతున్నది. గ్రూప్-1, డీఎస్సీ, టీస్‌పీఎస్సీ నోటిఫికేషన్లు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి. వచ్చినా పరీక్షల రద్దు, అవకతవకల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంటర్మీడియట్, డిగ్రీ విద్యలో నాణ్యత లోపాలు ఉన్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో లెక్చరర్లు లేరు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యమవుతున్నది. నిరుద్యోగ యువత నిరాశతో ఆత్మహత్యలు చేసుకుంటున్నది.కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రభావంతో విద్యారంగాన్ని ప్రైవేటీకరిస్తూ, సామాన్య విద్యార్థికి విద్యను అందకుండా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్వీ అవసరం ఎంతో ఉన్నది. ఈ సమస్యలు పోరాటాల ద్వారానే పరిష్కారమవుతాయి. బీఆర్‌ఎస్వీ విద్యార్థి వాణిగా మారాలి. ఉద్యమ గళంగా మారాలి. ఇప్పుడు ఉన్న విద్యార్థి సంఘాలు బలహీనంగా మారిన నేపథ్యంలో కేవలం జెండా కోసం కాదు, పోరాట విలువల కోసం ఒక శక్తిగా మారాలి. బీఆర్‌ఎస్వీ అదే ఆకాంక్షతో పనిచేయాలి. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే విద్యావ్యవస్థ కోసం



పోరాడాలి.తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరచే విధానాలు రాష్ట్రంలో పెరుగుతున్నాయి. హిందీని ప్రవేశపెట్టాలనుకోవడం, జాతీయ ప్రవేశ పరీక్షల్లో స్థానిక విద్యార్థులకు అన్యాయం, కేంద్ర బోర్డుల పెత్తనం నేపథ్యంలో తెలంగాణ స్ఫూర్తికి అనుగుణంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దే ఉద్యమ వేదికగా మారాలి. యూనివర్సిటీ, డిగ్రీ, ఇంటర్ స్థాయిలో విద్యార్థి సమస్యలపై చట్టపరంగా పోరాడాలి. క్యాంపస్ లెవెల్ నుంచి జిల్లాల వరకు స్టూడెంట్ కమిటీలు ఏర్పాటు చేయాలి. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం నిరంతరం పోరాడాలి. సామాజిక న్యాయం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల విద్యా హక్కుల కోసం నిలబడాలిాలి.

# పంత్ రికవర్ కావడానికి కనీసం 6 వారాల సమయం పట్టొచ్చు

పంత్ రీహ్యాబిలిటేషన్ ప్రాసెస్ మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. 'నేను కోలుకోవాలని అభిమానుల నుంచి వస్తున్న విషెస్‌లు, వారు చూపిస్తున్న ప్రేమను అభినందిస్తున్నా. మీ దీవెనలే నాకు కొండంత బలాన్ని అందించి, నాలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయి. క్రమంగా నా కాలి గాయాన్ని నయం చేసుకునే పనిలో పడ్డాను. ఫ్రాక్చర్ పూర్తిగా నయం కాగానే రీహ్యాబిలిటేషన్ మొదలు పెడతాను. ఓపికగా ఉంటూ రొటీన్‌లను పాలో అవుతూ గాయం నుంచి కోలుకోవడానికి నా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. దేశానికి ఆడటమనేది నా జీవితంలోనే గర్వకారణమైన సందర్భం. నేనెంతో ప్రేమించే ఆటను ఆడేందుకు వేచిచూడలేకపోతున్నాను' అని పంత్ నోట్ షేర్ చేశాడు.సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ స్టార్ట్ కానుంది. అప్పటి వరకు ఫిట్‌నెస్



సాధించాలనే పట్టుదలతో పంత్ ఉన్నాడు. అతడు రికవర్ కావడానికి నెలన్నర సమయం పట్టినా, ఆలోగా కోలుకుంటే టీ20 ఫార్మాట్‌లో జరిగే ఆసియా కప్‌కి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అందులోనూ ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్‌లు ఉన్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల్లో తన పవర్ చూపించాలనే పట్టుదల మీద పంత్ ఉన్నాడు. అయితే, ప్రస్తుత టీ20 జట్టులో పంత్ ఉండట్లేదు. అతడి ప్లేస్‌లో సంజు శాంసన్ వికెట్ కీపర్ బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. కానీ



సంజూ పెద్దగా సక్సెస్ అవ్వట్లేదు. దీంతో పంత్ తిరిగి టీ20 స్క్వాడ్‌లోకి వచ్చే అవకాశం ఉంది. పంత్ సంకల్పం గురించి కొత్తగా చెప్పడానికి ఏం లేదు. ఘోర ప్రమాదం నుంచి బయటపడి ఊహించని విధంగా రీఎంట్రీ ఇచ్చాడు. ఏ ఫార్మాట్‌లో ఆడినా రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టులో 37 పరుగుల వద్ద రివర్స్ స్వీప్ ఆడబోయి కాలికి గాయం చేసుకున్నాడు. గాయం పెద్దదైనా రెండో రోజు టీమ్ అవసరాల కోసం కుంటుకుంటూనే క్రీజులోకి వచ్చాడు. హాఫ్ సెంచరీ పూర్తి చేసి టీమిండియా స్కోర్ బోర్డ్‌ని 350 పరుగులు దాటించాడు. ఈ టెస్టుని డ్రాగా ముగించడంలో పంత్ చేసిన పరుగులు కూడా కీలకంగా మారాయి. అవసరమైతే, రెండో ఇన్నింగ్స్‌లో కూడా పంత్ బ్యాటింగ్‌కి వచ్చేవాడేనని క్రికెట్ మాజీలు చెబుతున్నారు.మూడో టెస్టులో వికెట్ కీపింగ్ చేస్తుండగా పంత్ ఎడమచేతి బొటనవేలికి గాయమైంది. దీంతో ధ్రువ్ జురెల్ (%ణప్త్రతీబజ జీబతీవశ్రీ%) వికెట్ కీపింగ్ చేశాడు. నాలుగో టెస్టులోనూ అతడే కీపర్‌గా ఉన్నాడు. ఇప్పుడు ఇంగ్లాండ్ టూర్ నుంచి పంత్ ఔట్ కావడంతో ఐదో టెస్టులో ధ్రువ్ జురెల్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ చివరి టెస్టు జులై 31 నుంచి లండన్‌లోని ఓవల్ స్టేడియంలో ప్రారంభం కానుంది.



# ప్రో కబడ్డీ లీగ్ కు రంగం సిద్ధం

ప్రో కబడ్డీ లీగ్ 12వ సీజన్ ఘనంగా ప్రారంభమయ్యేందుకు రంగం సిద్ధమైంది. ఈసారి నాలుగు వేదికల్లో టోర్నీని నిర్వహించేందుకు ప్లాన్ రెడీ చేశారు నిర్వాహకులు. ఆగస్టు 29 నుంచి ప్రారంభం కానున్న ఈ లీగ్‌లో వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ అంతటా 12 జట్లు ట్రోఫీ కోసం తలపడతాయి. ఈ టోర్నమెంట్ ఆగస్టు 29న వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం కానుంది. ఆరంభ మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్ మధ్య మ్యాచ్ జరగనుంది. అదే రోజు రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టన్స్ తలపడనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రో కబడ్డీ లీగ్ నిర్వాహకులు విడుదల చేశారు. దాదాపుగా ఏడేళ్ల తర్వాత వైజాగ్ వేదికగా కబ్బడ్డీ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో కబ్బడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే హోమ్ టీమ్ అయిన తెలుగు టైటాన్స్ 2018లో చివరిసారిగా ఆరోస్థానాన్ని చేరినా.. ఆ తర్వాత జరిగిన అన్ని




సీజన్లలో టేబుల్‌ల్లో అట్టడుగుకే పరిమితమైంది. ఈసారైనా బలంగా సత్తా చాటాలని తెలుగు టైటాన్స్ జట్టు ప్రణాళికలు రచిస్తుంది. వైజాగ్‌లో మ్యాచ్‌లు ముగిసిన తర్వాత రెండో భాగం జైపూర్ లోని ఇండోర్ హాల్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. మూడో దఫా చెన్నై.. చివరిగా ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఢిల్లీ వేదికగా జరగనున్నాయి. ప్రస్తుతం లీగ్ షెడ్యూల్ విడుదల చేసిన ప్రో కబ్బడ్డీ లీగ్





నిర్వాహకులు.. ప్లే ఆఫ్స్ షెడ్యూల్‌ను త్వరలోనే రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రో కబ్బడ్డీ సీజన్ 12 ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ లేదా జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## విజయమే లక్ష్యంగా బరిలోకి ఇండియా

ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో భారత్ తొలుత బ్యాటింగ్ చేయనుంది. టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ జట్టు కెప్టెన్ ఒల్లీ పోప్ బౌలింగ్.. ఎంచుకున్నాడు. ఇక ఈ మ్యాచ్ లో ఎలాగైనా నెగ్గాలనే టార్గెట్ తో టీమిండియా బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా ఈ మ్యాచ్ కోసం ఇరుజట్లు చాలా మార్పులు చేశాయి. భారత జట్టు గాయపడిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్ ను ఆడిస్తోంది. అలాగే పేసర్లలో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ప్రసిధ్ క్రిష్ణ, ఆకాశ్ దీప్.. శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్ ను ఆడిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్లేయింగ్ లెవన్ ను ప్రకటించిన ఇంగ్లాండ్ జట్టు నాలుగు మార్పులు చేసింది. ఈ మ్యాచ్ లో విజయం సాధించి ఐదు టెస్టుల అండర్సన్ –టెండూల్కర్ ట్రోఫీని 3–1 తో కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తోంది. మరోవైపు నాలుగో టెస్టును అద్భుత పోరాటంతో డ్రాగా ముగించిన భారత్.. సమరోత్సాహంతో ఈ టెస్టును కూడా నెగ్గి, సిరీస్ ను 2–2తో కైవసం చేసుకోవాలని పట్టుదలగా ఉంది. ఈ మ్యాచ్ లో ఇంగ్లాండ్ కు చాలా ఎదురుదెబ్బలు తగిలాయి. సిరీస్ లో 17 వికెట్లతో లీడింగ్ వికెట్ టేకర్ గా నిలిచిన రెగ్యులర్



కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయం కారణంగా దూరమయ్యాడు. గత మ్యాచ్ లో తను భారీ సెంచరీ (140) కూడా చేశాడు. అలాగే ఐదు వికెట్ల ప్రదర్శన చేశాడు. అలాగే తన భిన్న వ్యూహాలతో టీమ్ ను నడిపించాడు. అలాంటి ఆటగాడు దూరం కావడంతో ఇంగ్లాండ్ వెనుకంజలో నిలిచింది. ఇక భీకర పేసర్ జోఫ్రా ఆర్చర్ కూడా గాయం కారణంగా దూరమయ్యాడు. నాలుగో టెస్టులో ఆడిన లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ లను కూడా తప్పించారు. ఈ నలుగురి స్థానంలో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జేమీ ఒవర్టన్, గస్ అట్కిన్సన్ లు ఆడుతున్నారు. ఇక ఈ మ్యాచ్ లో కెప్టెన్ గా ఒల్లీ పోప్ బరిలోకి దిగుతున్నాడు. పిచ్ పై గ్రాస్ ఎక్కువగా ఉంది. దీంతో నలుగురు జెన్యూన్ పేసర్లతో బరిలోకి దిగుతోంది. స్పెషలిస్టు పేసర్ గా లేకుండానే ఆడుతోంది.గత మ్యాచ్ లో ప్రత్యర్థికి 311 పరుగుల ఆధిక్యం సమర్పించుకుని, 0–2తో నిలిచిన దశలో అద్భుతంగా పోరాడి ఆ మ్యాచ్ ను డ్రాగా ముగించింది. శుభమాన్ గిల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ సెంచరీలతో అదరగొట్టారు. అలాగే కేఎల్ రాహుల్ 90 పరుగులతో సత్తా చాటాడు. ఇక ఈ మ్యాచ్ లో గతానికి భిన్నంగా పేస్ వికెట్ ను రూపొందించారు. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ ఎలా ఆడుతుందా..? అన్నది ఆసక్తికరంగా మారింది. ఇక చివరి సారి ఇక్కడ ఆడినప్పుడు భారత్ అద్భుత విజయాన్ని సాధించింది. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని, ఈ మ్యాచ్ లో సత్తా చాటాలని ఇండియా భావిస్తోంది.



## వైభవ్ సూర్యవంశీకి బిగ్ ఛాన్స్..

### ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపిక..

ఆస్ట్రేలియా పర్యటన కోసం బుధవారం నాడు భారత అండర్–19 జట్టును ప్రకటించింది. ఇంగ్లాండ్ పర్యటనలో అద్భుత ప్రదర్శన చేసిన టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీని సెలక్టర్లు ఆస్ట్రేలియా పర్యటనకు కూడా ఎంపిక చేశారు. ఈ పర్యటన యువ ఆటగాళ్లకు తమ ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశంగా చెప్పవచ్చు. సీఎస్కే తరఫున అరంగేట్రం చేసిన యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే కెప్టెన్సీలో బీసీసీఐ 17 మంది ఆటగాళ్లను ఆస్ట్రేలియా పర్యటనకు ఎంపిక చేసింది. 5 మంది స్టాండ్‌బై ప్లేయర్ల జాబితాను కూడా సెలక్షన్ ప్యానెల్ ప్రకటించింది.



సెప్టెంబర్‌లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్–19 జట్టు, ఆస్ట్రేలియా అండర్–19 టీంతో 3 వన్డేలు, 2 మల్టీ డే మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ చేశారు. మల్టీ డే మ్యాచ్ 4 రోజులపాటు జరుగుతుంది. సెప్టెంబర్ 21న మొదటి మ్యాచ్ జరగనుంది. ఈ పర్యటనలో చివరి మల్టీ డే మ్యాచ్ అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 10 వరకు జరుగుతుంది. %ఖూా%లో అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన చేసిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఇంగ్లాండ్ పర్యటనకు సెలక్ట్ చేయగా.. చారిత్రాత్మక ప్రదర్శన చేసి అనేక రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.



ఆస్ట్రేలియా పర్యటనలో భారత అండర్ 19 జట్టుకు ఆయుష్ మాత్రే సారథిగా వ్యవహరించనున్నాడు. వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 5 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో 100 పరుగులు, 6 లిస్ట్ %ూ% మ్యాచ్‌లలో 132 రన్స్, 8 %ు%20లలో 265 పరుగులు సాధించాడు. ఇంగ్లాండ్ అండర్–19 జట్టుతో ఆడిన 7 మ్యాచ్‌లు (5 వన్డేలు, 2 టెస్టులు)లో వైభవ్ సూర్యవంశీ మొత్తం 445 పరుగులు చేశాడు. ఇందులో 143 పరుగుల చారిత్రాత్మక శతక ఇన్నింగ్స్ కూడా ఉంది. వైభవ్ కేవలం 78 బంతుల్లోనే ఆ ఘనత సాధించాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ 10 సిక్సర్లు, 13 ఫోర్లు బాదడం విశేషం.

## ఇంగ్లాండ్ కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్?

ఇంగ్లాండ్ పర్యటనలో అసలైన సవాలు ద ఓవల్ టెస్టులో ఎదురు కానుందా..? ఈ ప్రశ్నలకు సమాధానం ఔననే తెలుస్తోంది. ఇప్పటివరకు ఎవరూ ఊహించని విధంగా తొలి నాలుగు టెస్టులలో దాదాపు బ్యాటింగ్ కు అనుకూలించిన పిచ్ లనే రూపొందించిన ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు.. తొలి సారిగా సీమర్లకు అనుకూలించే వికెట్ ను రూపొందించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా లండన్ లోని ద ఓవల్ మైదానంలో పచ్చికతో నిండి ఉంది. మ్యాచ్ ముందు వరకు ఈ పచ్చికను తొలగించే అవకాశం లేనట్లు తెలుస్తోంది. దీంతో ఈ మ్యాచ్ సీమర్లకు అనుకూలించే అవకాశముంది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే



తుదిజట్టును ప్రకటించింది. ఇప్పుడు భారత ప్లేయింగ్ లెవన్ ఏ విధంగా ఉండబోతోందో అని ప్రశ్నలు వేధిస్తున్నాయి. ఇక ఈ సిరీస్ లో తాము కోరుకున్నట్లుగా సీమర్స్ ఫ్రెండ్లీ వికెట్ లభించబోతోందని ఇంగ్లాండ్ రెగ్యులర్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. అయితే గాయం కారణంగా తను ఈ టెస్టులో ఆడటం లేదు. అలాగే జట్టులో నాలుగు మార్పులను కూడా చేశారు. స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, లియామ్ డాసన్, బ్రైడెన్ కార్స్ స్థానాల్లో జాకబ్ బెతెల్, జోష్ టంగ్, జామీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్ లను జట్టులోకి తీసుకున్నారు. ఈక్రమంలో స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగుతోంది. జో రూట్, బెతెల్ స్పిన్నర్ బాధ్యతలను మోస్తారు. ఇక ఈ టెస్టులో భాగంగా ఆగస్టు 1న మాజీ క్రికెటర్ గ్రాహం థోర్ప్ కు నివాళీ అర్పించనున్నట్లు ఈసీబీ తెలిపింది. గతేడాది ఆగస్టు 4న డిప్రెషన్, యాంక్జైటీ తదితర అనారోగ్యంతో తను ఆత్మహత్య చేసుకున్నాడు. 1993–2000 వరకు తన కెరీర్ సాగగా ఓవరాల్ గా 100 టెస్టులు ఆడాడు. ఇందులో 6,744 పరుగులు, 16 సెంచరీలు చేశాడు. అలాగే వన్డేల్లో 2380 పరుగులు, 21 ఫిఫ్టీలు నమోదు చేశాడు. ఇక వికెట్ సీమర్లకు అనుకూలిస్తుండటంతో భారత్ కూడా స్పెషలిస్టు స్పిన్నర్ లేకుండానే ఆడబోతోంది. నిజానికి తొలి నాలుగు టెస్టుల్లో టీమిండియా స్పిన్ ఆల్ రౌండర్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లతోనే ఆడింది. ఇందులో జడేజా నాలుగు టెస్టులు ఆడగా, సుందర్ 3 టెస్టులు ఆడాడు. జట్టులో ఏకైక స్పెషలిస్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ బెంచ్ కే పరిమితమయ్యాడు. ఈ మ్యాచ్ లో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా ఆడకుంటే అర్షదీప్ సింగ్ అరంగేట్రం చేయడం ఖాయంగా మారింది. అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాశ్ దీప్ ఆడుతుండగా, మహ్మద్ సిరాజ్ బరిలోకి దిగే అవకాశముంది. సీమర్లకు అవకాశం ఉండటంతో శార్దూల్ ఠాకూర్ కు మరో చాన్స్ లభించవచ్చు. గత మ్యాచ్ లో తన బౌలింగ్ లో విఫలమైనా, బ్యాటింగ్ లో రాణించాడు. ఏదైమనా టీమిండియా ఫైనల్ లెవన్ షరామాములుగానే టాస్ తర్వాత తెలుస్తుంది. ఇక ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## ఆస్ట్రేలియా పర్యటనకు భారత అండర్-19 జట్టు

ఆయుష్ మాత్రే (కెప్టెన్), విహాన్ మల్హోత్రా (వైస్ కెప్టెన్), వేదాంత్ త్రివేది, వైభవ్ సూర్యవంశీ, అభిజ్ఞాన్ కుండు (వికెట్ కీపర్), హర్వంశ్ సింగ్ (వికెట్ కీపర్), డి. దీపేష్, నమన్ పుష్పక్,



రాహుల్ కుమార్,హెనిల్ పటేల్, కిషన్ కుమార్, కనిష్క్ చౌహాన్, %=ూ% అంబరీష్, అన్మోల్జీత్ సింగ్, ఖిలాన్ పటేల్, అమన్ చౌహాన్, ఉధవ్ మోహన్.



# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

## మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

తప్పు చేస్తే ఖండించకుండా...వెనకేసుకొస్తారా

జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా

జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు



కడప,

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷-రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తు న్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల



బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లు-గా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో పెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు- సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్ఎ÷-లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ఎ÷-లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.





### రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం

### త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు

### 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి

### దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే













## గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు

కడప,

హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం

చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం

## చేనేత మరమగ్గాలకు

ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు, వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.


# ప్రేక్షకులను ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

## విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళ్తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి.




అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని




ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.



## మనమే కొట్టినాం..రష్మిక ట్వీట్


విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో – అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.





## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా సాంగ్ విడుదల

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ – కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ఔఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



## కింగడమ్ మూవీని చూసి మెచ్చుకున్న హిమాన్షు

### లవ్ ఎమోజీతో ఐలవ్‌యూ అంటూ విజయ్ రిప్లై

స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ నటించిన కింగ్‌డమ్ చిత్రంను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొడుకు హిమాన్షు రావు వీక్షించాడు. ఈ సినిమాపై ప్రశంసలు కురిపించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో నా స్నేహితులతో కలిసి 'కింగ్‌డమ్' సినిమా చూశాను. ఒక థియేటర్‌లో ఇంత మంచి అనుభూతి పొందడం నాకు ఇదే మొదటిసారి!. స్క్రీన్ కూడా చాలా పెద్దగా ఉండడంతో, ప్రేక్షకులంతా సినిమాను బాగా ఎంజాయ్ చేస్తూ అరుస్తున్నారు. థియేటర్ వాతావరణం మొత్తం గూస్‌బంప్స్ తెప్పించేలా ఉండడమే కాకుండా. చాలా ఎనర్జీ కనిపించింది. అలాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ నటన అద్భుతంగా ఉంది. సినిమా అయితే నాకు చాలా నచ్చిందంటూ హిమాన్షు రాసుకొచ్చాడు. అయితే ఈ పోస్ట్‌పై విజయ్ స్పందిస్తూ.. హిమాన్షు లవ్ యూ అంటూ లవ్ ఎమోజీలను పెట్టాడు. కాగా ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

# లేని నిబంధనలు అమలు చేస్తున్నారు

## పిచ్ క్యూరేటర్ పై గిల్ విమర్శలు

ద ఓవల్ పిచ్ క్యూరేటర్ లీ ఫోర్టిస్ పై భారత టెస్ట్ జట్టు కెప్టెన్ శుభమాన్ గిల్ ఫైరయ్యాడు. ఈ టూర్ లో నాలుగు టెస్టులు ఆడినప్పటికీ, ఫోర్టిస్ లా వేరే ఇతర మైదాన క్యూరేటర్ ప్రవర్తించ లేదని పేర్కొన్నాడు. మంగళవారం పిచ్ ను పరిశీలిస్తున్న భారత బృందం దగ్గరికి వచ్చిన ఫోర్టిస్.. పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలని సూచించాడు. అలాగే గ్రౌండ్ మధ్యలోకి కూలింగ్ బాక్స్ తీసుకు రావద్దని కాస్త రూడ్ గా ప్రవర్తించాడు. దీంతో భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్, ఫోర్టిస్ మధ్య వాగ్వాదం జరిగిన సంగతి తెలిసిందే. తామెప్పటి నుంచే క్రికెట్ ఆడతున్నామని, రూల్స్ విషయం తమకు చెప్పవద్దని గంభీర్ కాస్త ఘాటూగా బదులిచ్చాడు. దీనికి సంబంధించిన ఫూటేజీ సోషల్ మీడియాలో వైరలైంది. మాజీ క్రికెటర్లతో



సహా,క్రికెట్ అభిమానులు ఈ సంఘటనపై షాకయ్యారు. గతంలో ఏ పిచ్ క్యూరేటర్ కూడా ఈ విధంగా ప్రవర్తించాలేదని మండి పడుతున్నారు. ఇక తాజాగా ఈ ఘటనపై గిల్ మాట్లాడుతూ.. తనకు తెలిసినంత వరకు పిచ్ ను రెండున్నర మీటర్ల దూరం నుంచి పరిశీలించాలనే రూల్ లేదని పేర్కొన్నాడు. తాము మాములు షూలను మాత్రమే ధరించామని, ఫోర్టిస్ ఇలా చెప్పడం సరికాదని వ్యాఖ్యానించాడు. స్పైక్స్ ఉన్న షూలను వేసుకున్నట్లయితే పిచ్ పాడయ్యే అవకాశం ఉంటుందని, తాము మాత్రం రబ్బర్ స్పైక్స్ లేదా బేర్ ఫూట్ తోనే ఉన్నామని, ఫోర్టిస్ ఇలా ఎందుకు చెప్పాడో అర్థం కాలేదని తెలిపాడు.అలాగే ఇప్పటివరకు ఆడిన నాలుగు టెస్టుల వేదికల



క్యూరెటర్లు ఇలా ప్రవర్తించ లేదని గుర్తు చేశాడు. ఇక తొలి రెండు టెస్టుల వరకు సాఫీగా నడిచిన ఈ సిరీస్ ను మూడో టెస్టు నుంచి కాస్త ఉద్రిక్తంగా నడిచింది. ముఖ్యంగా రెండో ఇన్నింగ్స్ లో ఆట చివర్లో ఇంగ్లాండ్ ఓపెనర్లు బ్యాటింగ్ చేయడానికి రావడానికి తాత్సారం చేయడం, పదే పదే సమయం వృథా చేయడంతో గిల్ ఫైరయ్యాడు. ఆ తర్వాత భారత బ్యాటింగ్ సమయంలోనూ ఇంగ్లాండ్ ఆటగాళ్లు స్లెడ్జింగ్ కు దిగారు. ఇక నాలుగో టెస్టు మాండేటరీ అవర్ తర్వాత మ్యాచ్ ముగిద్దామని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రతిపాదించగా, భారత ఆటగాళ్లు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ తిరస్కరించారు. దీంతో ఇది కూడా వివాదానికి దారితీసింది. మొత్తానికి గత రెండు టెస్టుల నుంచి సిరీస్ హాట్ హాట్ గా సాగుతోంది. తాజాగా దీనికి తోడు పిచ్ క్యూరెటర్ వివాదం అగ్నికి ఆజ్యం పోసినట్లయ్యింది. ఇక పిచ్ వివాదంపై స్పందించేందుకు బెన్ స్టోక్స్ నిరాకరించడం కొసమెరుపు. తనకు అసలు ఈ ఇష్యూ గురించి తెలియదని, తను అక్కడ లేనని మాట దాటేశాడు.



# ఐదో టెస్టు నుంచి బుమ్రా ఔట్

ఇంగ్లాండ్?తో జరగబోతున్న కీలకమైన ఐదో టెస్టుకు ముందు బూమ్రా వార్త టీమ్ ఇండియాను కలవరపెడుతోంది. ఓవల్ వేదికగా జరగనున్న ఈ చివరి మ్యాచ్?కు టీమ్ ఇండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ దూరమయ్యే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు తెలిపాయి. బుమ్రా స్థానంలో ఆకాశ్ దీప్?కు ప్లేయింగ్ ఎలెవన్?లో చోటు దక్కే ఛాన్స్?లు ఉన్నాయని పేర్కొన్నాయి.జస్ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి ఇవ్వాలని బీసీసీఐ వైద్య బృందం సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే వెన్ను గాయం తిరగబెట్టకుండా ఉండడం, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బుమ్రాకు రెస్ట్ ఇవ్వాలని సూచించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో యార్కర్ స్పెషలిస్ట్ ఐదో టెస్టుకు దూరం కానున్నట్లు సమాచారం.అంతకుముందు టీమ్ ఇండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టు కూర్పుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశాడు. ఐదో టెస్టులో జట్టు కూర్పుపై ఎటువంటి



నిర్ణయం తీసుకోలేదన్నాడు. బుమ్రాతో సహా అందరూ బౌలర్లు ఫిట్?గా ఉన్నారని పేర్కొన్నాడు. చివరి టెస్టులో బుమ్రా ఆడతాడా? లేదా అనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశాడు. ఆఖరి మ్యాచ్?లో ఎవరు ఆడినా దేశం కోసమేనని అభిప్రాయపడ్డాడు. అంతలోనే బుమ్రా ఐదో టెస్టుకు దూరం కానున్నాడనే వార్తలు టీమ్ ఇండియా ఫ్యాన్స్ ను ఒకింత ఆందోళనకు గురిచేస్తున్నాయి.కాగా, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్?లో బుమ్రా అన్ని మ్యాచ్?లు ఆడడని బీసీసీఐ ముందుగానే ప్రకటించింది. లీడ్స్, ట్రాఫోర్డ్, మాంచెస్టర్?లో జరిగిన టెస్టులు ఆడిన బుమ్రా, ఎడ్జ్ బాస్టన్ వేదికగా జరిగిన రెండో టెస్టుకు దూరంగా ఉన్నాడు. ఆ




టెస్టులో బుమ్రా స్థానంలో దిగిన ఆకాశ్ దీప్ అదరగొట్టాడు. ఏకంగా 10 వికెట్లు తీసి కూల్చి ఇంగ్లాండ్ జట్టు బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించడంతో పాటు టీమ్ ఇండియా గెలుపులో కీలక పాత్ర వహించాడు. ఇప్పుడు ఆఖరి టెస్టులో బుమ్రాలో ప్లేస్?లో ఆకాశ్ దీప్ జట్టులో చేరే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.బుమ్రా నాలుగో టెస్ట్ మొదటి ఇన్నింగ్స్?లో 33 ఓవర్లు బౌలింగ్ చేశాడు. ఒకే ఇన్నింగ్స్?లో ఇన్ని ఓవర్లు అతడు బౌలింగ్ వేయడం ఇదే తొలిసారి. 33 ఓవర్లలో 103 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు పడగొట్టాడు. ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో 100కి పైగా పరుగులు ఇవ్వడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఈ సిరీస్?లో బుమ్రా బౌలింగ్ లో వేగం కూడా బాగా తగ్గింది. 140 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో వేసిన బంతుల సంఖ్య భారీగా తగ్గిపోయింది. హెడింగ్లీలో 42.7శాతం, లార్డ్స్ లో 22.3శాతం, ఓల్డ్ ట్రాఫోర్డ్ లో కేవలం 0.5శాతం బంతులను మాత్రమే 140 కి.మీ కంటే ఎక్కువ వేగంగా వేశాడు. అయితే బౌలింగ్ వేగం తగ్గినప్పటికీ, ఈ సిరీస్?లో మహమ్మద్ సిరాజ్?తో పాటు టీమ్ ఇండియా తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్?గా బుమ్రానే కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 14 వికెట్లు పడగొట్టాడు.ఇంగ్లాండ్ తో ఓవల్ వేదికగా జరగనున్న ఐదో టెస్టు టీమ్ ఇండియాకు అత్యంత కీలకంగా మారింది. ఎందుకంటే 2-1తో ఆతిథ్య జట్టు సిరీస్ లో ముందంజలో ఉంది. ఓవల్?లో జరగబోయే టెస్టులో గెలిస్తేనే సిరీస్ సిరీస్ సమం అవుతుంది. లేదంటే ఒకవేళ డ్రా అయినా, టీమ్ ఇండియా ఓడినా సిరీస్ ఇంగ్లీష్ జట్టులో ఖాతాలో పడిపోతుంది. ఇలాంటి కీలక మ్యాచ్?కు బుమ్రా దూరం కానున్నాడనే వార్తలు ఫ్యాన్స్?ను కలవరపెడుతున్నాయి.




# ఒలింపిక్స్ 2028- క్రికెట్ పోటీల నుంచి పాకిస్థాన్, న్యూజిలాండ్ ఔట్!

2028 లాస్ ఏంజిలెస్?లో జరగనున్న ఒలింపిక్? క్రీడల్లో పాకిస్థాన్?కు గట్టి షాక్ తగిలే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 128 సంవత్సరాల తర్వాత విశ్వక్రీడల్లో క్రికెట్ తిరిగి వచ్చింది. ఈ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ పట్టేయాలని భారత్ సహా అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ ఆడే పలు టాప్ దేశాలు ఆశిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్థాన్?, న్యూజిలాండ్?కు భారీ షాక్ తగిలే ఛాన్స్ ఉంది. ఈ రెండు జట్లు 2028 ఒలిపింక్స్?కు అర్హత సాధించవు అని ప్రచారం సాగుతోంది.అయితే విశ్వక్రీడల్లో పురుష, మహిళల క్రికెట్ జట్ల పోటీలు ఉండనున్నాయి. ఆరు చొప్పున జట్లు టీ20 ఫార్మాట్?లో పోటీ పడుతాయని ఒలింపిక్స్ కమిటీ ఇప్పటికే ప్రకటన చేసింది. అయితే పోటీలో పాల్గొనే ఆ ఆరు జట్లు ఏవో మాత్రం అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ అధికారికంగా ఇప్పటిదాకా ప్రకటించలేదు. అలాగే 2028లో ఒలింపిక్స్‌కు క్వాలిఫికేషన్ ప్రక్రియను కూడా ఇంకా నిర్ణయించలేదు. దీంతో 128 ఏళ్ల తర్వాత క్రికెట్ వచ్చేసిందని



సంతోషించినా, ఏయే జట్లు అర్హత సాధిస్తాయోనని స్పష్టత లేక అభిమానులు గందరగోళానికి గురవుతున్నారు. తాజాగా సింగపూర్ వేదికగా %×జజ% వార్షిక సమావేశం జరిగింది. ఇందులో ఒలింపిక్స్‌కు అర్హత ప్రక్రియను ఖరారు చేసినట్లు అంతర్జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ఆ నివేదిక ప్రకారం న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక జట్లు పురుషుల విభాగంలో పాల్గొనే అవకాశం లేనట్లు సమాచారం. ఈ పోటీల ఎంపికకు ఐసీసీ ప్రాంతీయత అర్హత విధానాన్ని అవలంభించాలని భివిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన ఆసియా, ఓషియానియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా ఇలా ఐదు ఖండాల నుండి ఒక్కొక్క జట్టునే ఒలింపిక్స్‌లో ఉంచాలని ఐసీసీ ప్రతిపాదించిందట! ఈ ప్రక్రియ ప్రకారం ప్రస్తుత %ట%20 ర్యాంకింగ్ ఆధారంగా




ఆసియా నుంచి భారత్, ఓషియానియా నుంచి ఆస్ట్రేలియా, యూరప్ నుంచి గ్రేట్ బ్రిటన్, ఆఫ్రికా నుంచి సౌతాఫ్రికా జట్లు ఆయా ఖండాలకు ప్రాతినిధ్యం వహిస్తాయి. అలాగే ఈ పోటీలకు అమెరికా ఆతిథ్యం ఇస్తుండంతో ఆ జట్టు నేరుగా అర్హత సాధిస్తుంది. వెస్టిండీస్? ఆరో జట్టుగా అర్హత సాధించవచ్చు. కానీ దాని ప్రక్రియ భిన్నంగా ఉంటుంది. ఇక వచ్చే ఏడాది %ట%20 ప్రపంచ కప్ తర్వాత మహిళా జట్లను అధికారికంగా ప్రకటిస్తారు.టీమ్స్ క్వాలిఫికేషన్?కు ఇదే ప్రక్రియ ఫైనలైజ్ అయితే పెద్ద జట్లు న్యూజిలాండ్, పాకిస్థాన్, శ్రీలంక 2028 ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించలేవు. ఎందుకంటే %ట%20 ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా కంటే న్యూజిలాండ్ వెనుక ఉంది. ఆసియా నుంచి భారత్? అగ్రస్థానంలో ఉండగా పాకిస్థాన్, శ్రీలంక, ఆఫ్ఘానిస్థాన్ వంటి జట్లు ఒలింపిక్స్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోతాయి. అయితే ఈ అర్హత ప్రక్రియ ప్రతిపాదనకు పాకిస్థాన్, న్యూజిలాండ్ అసంతృప్తిని వ్యక్తం చేశాయట. మరి ఒలింపిక్స్?కు అర్హత ప్రక్రియా ఎలా ఉంటుందో? ఏయే జట్లు అర్హత సాధిస్తాయో చూడాలి!



# రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి హక్కులతో కాపాడుకోవాలి

## ఉద్యానవన రంగంలో అవగాహనపై జాతీయ వర్క్‌షాప్‌లో: శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజి రెడ్డి







ప్రతి వ్యక్తి సంపూర్ణ అవగాహన కలిగి ఉన్నప్పుడే మేలు జరుగుతుందని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏ. భగవాన్



హైదరాబాద్( అక్షర కలం ప్రతినిధి ):

"రైతుల ఆవిష్కరణలను బలమైన మేధో సంపత్తి హక్కులతో కాపాడుకోవాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండా రాజి రెడ్డి అన్నారు. రైతు ఆధారిత, సంస్థల ఆధారిత ఆవిష్కరణలను రక్షించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. నెలకు కనీసం ఒక పేటెంట్ దాఖలు చేయాలని విశ్వవిద్యాలయం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులను కోరారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ %డ% టెక్నాలజీ (%ు+జూు%), తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఐపిఆర్ విభాగం సంయుక్తంగా "ఉద్యాన రంగంలో ఆవిష్కరణలు: మేధో సంపత్తి హక్కులపై నిర్వహించిన జాతీయ వర్క్‌షాప్‌కు వైస్ ఛాన్సలర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆగస్టు 1, 2025న హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లోని కాలేజ్ ఆఫ్ హార్టికల్చర్‌లో ఈ వర్క్‌షాప్ జరిగింది. భారత ప్రభుత్వ పర్యావరణం, అడవులు, సైన్స్ %డ% టెక్నాలజీ విభాగం, తెలంగాణ ప్రభుత్వ సైన్స్ %డ% టెక్నాలజీ విభాగం ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. వర్సిటీ ఆధ్వర్యంలో బాలానగర్ సీతాఫలం, ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ జరుగుతుందని ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు "ఉద్యాన పురోగతి నైతిక రక్షణ లో మేధో సంపత్తి హక్కులు ప్రధాన పాత్ర వహిస్తాయి" అని డాక్టర్ రెడ్డి పేర్కొన్నారు. సైన్స్, చట్టం, సమాజ జ్ఞానాన్ని అనుసంధానించడానికి పేటెంట్లను మరింతగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయం పరిధిలోని పరిశోధకులు, విద్యార్థుల పేటెంట్-యోగ్యమైన ఆవిష్కరణలకు ఆర్థిక సహాయాన్ని వర్సిటీ అందిస్తుందని ప్రకటించారు. 'ఆవిష్కరణలను రక్షించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది. దీనివల్ల రైతులకు సాధికారత లభిస్తుందని' అని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు.ఐపీ రిజల్యూట్ గ్రూప్ లీగల్, ఐపీఆర్ హెడ్ శుభజిత్ సాహా పేటెంట్లు, భౌగోళిక సూచికలు, ఉద్యాన రంగంలో వాటి ప్రయోజనాలపై జాతీయ సదస్సులో కీలకోపన్యాసం చేశారు. భారతదేశంలో విజయవంతమైన భౌగోళిక గుర్తింపు రిజిస్ట్రేషన్ పంటలు, ఉత్పత్తుల కేస్ స్టడీలను ఆయన వివరించారు. మేధో మదన ఆధారిత రక్షణ విధానాలు, గ్రామీణ ఆర్థిక అభ్యున్నతి, జీవవైవిధ్య పరిరక్షణ, సాంప్రదాయ పంటలకు బ్రాండ్ గుర్తింపుకు ఎలా దోహదపడతాయో వివరించారు. ఉద్యాన పంటల భౌగోళిక గుర్తింపుకు ఉపయోగపడే భౌతిక-రసాయన లక్షణాలు, సాంస్కృతిక కథనాలను సంకలనం చేయడంలో వర్సిటీ పాత్రను ఆయన ప్రశంసించారు. %+×%-ట్యాగ్ చేయబడిన ఉత్పత్తులు ఇతర ఉత్పత్తుల కంటే కంటే 10%-%15% ప్రీమియం ధర పొందుతున్నాయని సాహా పేర్కొన్నారు.వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనను మరింత ప్రోత్సహించడానికి "ఒక శాస్త్రవేత్త, సంవత్సరానికి ఒక పేటెంట్" సూత్రాన్ని అమలు చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో మేధా సంపత్తి హక్కులపై పేర్కొన్నారుజాతీయ సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ పిడిగం సైదయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యాన వారసత్వం, సాంప్రదాయ ఉద్యాన పద్ధతులు చట్టబద్ధంగా గుర్తింపు పొందేందుకు మేధసంపత్తి హక్కులను అన్వయించేందుకు వర్సిటీ కృషి చేస్తుందని తెలిపారు. "త్వరలో, మేము తగిన %గ్లా% (ప్రీమ్‌వర్క్‌ల క్రింద తెలంగాణలోని అన్ని రైతుల రకాలు, ప్రత్యేకమైన ఉద్యానవన పద్ధతులను రక్షిస్తాము" అని ఆయన అన్నారు.రాజేంద్రనగర్‌లోని ఉద్యానవన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రశాంత్ మాట్లాడారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ అశ్విన్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మమత, నిరోషా, డాక్టర్ జన్ని, డాక్టర్ లావణ్య, ప్రొఫెసర్లు, పరిశోధన విద్యార్థులు, విద్యార్థులు ఈ వర్క్‌షాప్‌కు హాజరయ్యారు.

## "చిట్యాల పదో వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలో మహిళలు ఎదుర్కొంటున్నటువంటి నీళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలి:- చికిలం మెట్ల అశోక్.





అక్షర కలం ప్రతినిధి

చిట్యాల పదో వార్డులో అంబేద్కర్ నగర్ ఎస్సీ కాలనీలో గత రెండు సంవత్సరాల నుండి గుండమల్ల రవి, గుండమల్ల గాలమ్మ , మంచాల సుగుణమ్మ , మంచాల గణేష్ , మంచాల ఎల్లయ్య , గుండమల్ల సర్వయ్య, గుండమల్ల నాగరాజు, గుండమల్ల శంకర్ గార్ల ఇండ్లలోకి లోకల్ వాటరు రాక.. సాగర్ వాటర్ పైప్ లైన్, మిషన్ భగీరథ పైప్ లైన్ వేయకుండా ఇప్పటివరకు కలెక్షన్లు కూడా ఆ ఏరియాలో లేక ఏ నీళ్లు ఇళ్లల్లోకి రాక అందుబాటులో నల్లాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచి నీళ్ల ఇబ్బందులు తొలగించాలని ఈరోజు ఆ కాలనీ వాసుల మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. వెంటనే మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ గారు, ఏఈ గౌతమ్ రాజు గారు వారి ఇండ్లలోకి నీళ్లు వచ్చే విధంగా రాముల వారి గుడి దగ్గర నుండి వెళ్తున్నటువంటి లోకల్ వాటర్ పైప్లైన్ గుండా వారి కాలనీలోకి పైపులైను వేసి ఇండ్లలోకి నల్ల కలెక్షన్ ఇచ్చి మహిళలు ఎదుర్కొంటున్నటువంటి నీళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, మిషన్ భగీరథ పైప్ లైన్ వెంటనే పూర్తి చేసి వారి ఇండ్లలోకి నల్ల కలెక్షన్ ఇవ్వాలని నిరసన కార్యక్రమం లో పాల్గొన్న బిజెపి జిల్లా నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు చికిలం మెట్ల అశోక్ విజ్ఞప్తి చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మమత, మంజుల, అనూష, అంజమ్మ, కళమ్మ ,శైలజ, సుజాత, సుగుణ, రేణుక, పార్వతమ్మ, లక్ష్మమ్మ, రవీందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు....



హుస్నాబాద్ (అక్షర కలం ప్రతినిధి ):

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించారు. కుంకుమ పూజలో 63 మంది మహిళలు, 150 మంది భక్తులు పాల్గొన్నారు. ప్రధాన అర్చకులు వంశీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మహిళలు ఆలయ కమిటీ డైరెక్టర్లు రాగి కవిత, నార్ల విజయలక్ష్మి కుంకుమ పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని అన్న ప్రసాదము తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ వరయోగుల మురళీధర్ స్వామి, ప్రధాన కార్యదర్శి అనంత స్వామి, కోశాధికారి శ్రీనివాస్ స్వామి, కమిటీ డైరెక్టర్లు అశోక్ కుమార్, నార్ల చంద్రశేఖర్, గౌరిశెట్టి ప్రకాష్ గండె చంద్రమౌళి ఉన్నారు.

## వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి....

(అక్షర కలం ప్రతినిధి ):

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు డెంగ్యూ దోమల వృద్ధికి అనుకూలంగా మారాయి. ఈ నేపథ్యంలో, గృహాలు, కార్యాలయాల పరిసరాల్లో నిలిచి ఉన్న నీటిని తొలగించి, దోమల సంతానోత్పత్తిని అరికట్టాలని ప్రజలను ఆరోగ్య శాఖ కోరింది.డెంగ్యూ దోమలు పగటిపూట కూడా కుట్టే అవకాశం ఉన్నందున, కిటికీలు, తలుపులకు దోమ తెరలు అమర్చుకోవాలని, పడకలు, ఉయ్యాలలకు కూడా దోమ వలలు ఉపయోగించాలని సూచించారు. దోమల నివారణ మందులను వాడాలని, ఇంటి పరిసరాల్లోని మురుగునీటి కాలువల్లో నీరు నిలవకుండా చూసుకోవాలని అధికారులు తెలిపారు.



నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నియంత్రణకు.. గ్యాస్ట్రోఎం టెరిటిస్, కామెర్లు, టైఫాయిడ్ వంటి నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల కేసులు కూడా పెరుగుతున్నందున, ప్రజలు మరిగించిన లేదా శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలని ఆరోగ్య శాఖ ఆదేశించింది. భోజనానికి ముందు, తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినడం పూర్తిగా మానుకోవాలని సూచించింది.

గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల అప్రమత్తత..

వైరల్ ఫీవర్లు, ఇన్ఫ్లుయెంజా వంటి గాలి ద్వారా సంక్రమించే వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. "అనారోగ్యంతో ఉన్నవారితో కరచాలనం చేయకుండా ఉండటం, చేతి శానిటైజర్లను ఉపయోగించడం, తుమ్మేటప్పుడు లేదా దగ్గేటప్పుడు రుమాలు ఉపయోగించడం వంటి ప్రాథమిక దగ్గు నియమాలను పాటించాలి" కౌన్సిలర్ పంగ రెక్క స్వామి చెబుతున్నారు. కాలానుగుణంగా వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్య పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రతి వారం 'శుక్రవారం డ్రై డే' ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ పంగరెక్క స్వామి మాజీ కౌన్సిలర్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ అంగన్వాడీ టీచర్ నాగమణి శానిటరీ సబితాగోపాల్. సానిటరీ ఇన్స్పెక్టర్ రవిత అంగన్వాడీ నాగమణి గౌరెంకల లక్ష్మి హమీద్ జవాన్ నర్సింగరావు సత్యనారాయణ వార్డు ఆఫీసర్ సబితా తేజశ్రీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

### ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,

తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు- ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీ-వీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్షితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాను ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ విస్తరిని కూడా బయటపెట్టారు. కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు- ఓ హిందూవాహిని కార్యకర్తను అడవిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందూ. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు- మా చరిత్ర ఆయనకు చెప్పా. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో



వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు. అలా ఎన్‌కౌంటర్ నుంచి బయట పడ్డామని రాజాసింగ్ సంచలన విషయాలు బయటపెట్టారు.

## అవినతి అధికారులపై ఫిర్యాదు చేయండి

### లంచం అడిగితే సమాచారం ఇవ్వండి

### గత నెలలోనే 22 కేసులు నమోదు

### ఎసిబి అధికారుల వెల్లడి

హైదరాబాద్,

ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం హైదరాబాద్‌లో సూచించారు. అవినీతిని నిరోధించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతున్నట్లు- వివరించారు. అందులో భాగంగా బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, స్టిక్కర్లు ద్వారా అవినీతికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేసేలా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అయితే రాష్ట్రంలో అవినీతి అధికారులపై మెరుపు దాడులు చేసినట్లు- చెప్పారు. ఆ క్రమంలో 2025 జులై మాసంలో మొత్తం 22 అవినీతి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ జాబితాలో ట్రాప్ చేయడం, లెక్కకు మించిన ఆదాయం కలిగి ఉండడం, క్రిమినల్ మిస్ కండక్ట్ తదితర కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. ట్రాప్ కేసుల్లో రూ.5.75 లక్షలు, లెక్కకు మించిన ఆదాయం కేసులో రూ.11.5కోట్ల విలువైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయన్నారు. అలాగే ట్రాఫిక్, చెక్ పోస్టులు, సబ్ రిజిస్ట్రార్ తదితర కార్యాలయాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు- తెలిపారు. ఆ సమయంలో లెక్కల్లోకి రాని రూ.1.49 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. అయితే ఈ ఏడాది జనవరి నుంచి జులై మాసం వరకు 148 కేసులు నమోదు చేసినట్లు- తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న మొత్తం 145 ప్రభుత్వ ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని అరెస్ట్ చేశామన్నారు. అలాగే మొత్తం రూ.30.32 లక్షలు ట్రాప్ కేసుల్లో స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. లెక్కకు మించిన ఆదాయం కేసుల్లో ఆస్తుల విలువ రూ.39కోట్లకు పైగా ఉందన్నారు. మరోవైపు నీటి పారుదల శాఖలో పలువురు ఇంజనీర్లు.. ఇంజనీర్ ఇన్ చీఫ్ మరళీధర్ రావు, నూనె శ్రీధర్‌తోపాటు- మరో ఇంజనీర్ హరిరామ్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు అధికారుల వద్దే దాదాపు రూ.1000 కోట్లకు పైగా అవినీతి నగదు ఉన్నట్లు- ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు నిర్ధారించారు.

## సిఎంకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

హైదరాబాద్,

కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అధికారులు అందచేశారు. నీటిపారుదల శాఖ సెక్రెటరీ ప్రశాంత్ పాటిల్, జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు కమిషన్ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కమిటీ-ని నియమించింది. నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ సభ్యులుగా నియమిస్తూ ఏర్పాటు- చేసిన ఈ కమిటీ- ఈ నెల 4న నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని రాష్ట్ర కేబినెట్ కు సమర్పించనుంది.

# రికార్డ్ స్థాయిలో బాల కార్మికులకు విముక్తి కల్పించిన నల్లగొండ పోలీసు శాఖ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ...

ఒక్క జూలై నెలలో 90 కేసులలో 106 మంది బాల కార్మికుల రెస్క్యూ..కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగింత ..

(అక్షర కలం ప్రతినిధి ):



పలకా బలపం పట్టి బడిబాట పట్టాల్సిన బాలలను వెట్టిచాకిరీతోనే బంధీ అయిపోతున్న పసిబాల్యాన్ని తమ చేతులతో ఒడిసి పట్టుకుని వారిని విముక్తుల్ని చేసింది నల్లగొండ జిల్లా పోలీసు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. ఏంకంగా 106 మంది పసిపిల్లల భవితవ్యం అంధకారంలో మునిగిపోకుండా కాపాడింది.కేంద్ర హెూంశాఖ ఆదేశాల ప్రకారం రాష్ట్ర పోలీస్ శాఖ నేతృత్వంలో ప్రతీ ఆరు నెలలకొసారి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ పేరుతో బాలకార్మికులు, వ్యభిచార కూపంలో చిక్కుకుపోయిన మైనర్లను, వీధిబాలలను, ఇటుకబట్టీలో నిర్బంధ కార్మికులుగా ఉన్నవారిని, ముష్టి మాఫియా చేతుల్లో బందీలుగా ఉన్నవారిని,ఇండస్ట్రియల్ కంపెనీల్లో పని చేసే వారిని కాపాడేందుకు ఈ కార్యక్రమాలను చేపడుతున్న సంగతి అందరికీ తెలిసిందే.నల్లగొండ జిల్లా పరిధిలోని మూడు సబ్ డివిజన్లలో ఎస్పీ గారి నేతృత్వంలో పోలీస్ శాఖ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారుల సమన్వయంతో టీమ్ లుగా ఏర్పడి ఒక్క జూలై నెలలోనే 90 కేసుల్లో 106 మంది పిల్లలను రెస్క్యూ చేయడం వీరిలో 94 మంది బాలలు 12 మంది బాలికలు వీరంతా ఎక్కువగా ఇతర రాష్ట్రాలు బీహార్, చత్తీస్గడ్, ఒరిస్సా, యూపీ మరియు ఆంధ్రప్రదేశ్ కి చెందిన వారు కావడం గమనార్హం. బాల కార్మికులకు చేత పనులు చేయించుకుంటే కఠిన చర్యలు తప్పువు జిల్లా ఎస్పీ .. జిల్లాలో బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని అన్నారు.బాల కార్మికులకు చేత పనులు చేయిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.వీధి బాలలను, బాల కార్మికులను చూసినప్పుడు, డయల్- 100 లేదా 1098 లేదా స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.

# ఆర్టిఐ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం తెలుసుకునే హక్కు ఉంది

ప్రజా సమాచార అధికారి ఆర్టిఐపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





జిల్లాలో ఆర్టిఐ చట్టాన్ని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సమాచార హక్కు చట్టం కమీషనర్ లు పీ.వీ. శ్రీనివాసరావు, భూపాల్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు సమాచార హక్కు చట్టం కమీషనర్ లు ఖమ్మం జిల్లాలో పర్యటించి పెండింగ్ ఆర్టిఐ దరఖాస్తులపై సమీక్షించి, చట్టంపై అవగాహన కల్పించారని కలెక్టర్ తెలిపారు. ఆర్టిఐచట్టంపై అధికారులందరికి సమగ్రమైన అవగాహన కల్పించి పటిష్టంగా అమలు జరగాలని ఆర్టిఐ కమీషన్ లక్ష్యంగా పెట్టుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అధికారి తన హక్కులు, బాధ్యతలు చట్ట పరంగా పాటించాల్సిన మార్గదర్శకాలను తెలుసుకొని సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్టిఐ చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. ఆర్టిఐ కమీషనర్లు అందించిన సూచనలు, సలహాలను ఖమ్మం జిల్లాలోని ప్రజా సమాచార అధికారులు తూచా తప్పకుండా పాటించాలని, చిన్న చిన్న కారణాల వల్ల సమాచారం ఇవ్వని కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమాచార హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయడం ద్వారా పాలనలో పారదర్శకత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ పి.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు పైగా ఆర్టిఐ కమీషన్ లేని కారణంగా 15 వేలకు పైగా కేసులు పెండింగ్ పడ్డాయని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ కేసులు త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఆర్టిఐ కమీషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తే అనవసరపు అనుమానాలకు తావు ఉంటుందని అన్నారు. ఆర్టిఐ దరఖాస్తులను సకాలంలో డిస్పోజ్ చేయడం ద్వారా ప్రజలలో ఉన్న అనుమానాలు తీరి పోతాయని అన్నారు. ప్రపంచంలో భారత దేశం సమాచార హక్కు చట్టం అమలులో 8వ స్థానంలో ఉందని అన్నారు. మన దగ్గర ఉన్న సమాచారాన్ని నిబంధనల ప్రకారం అందించాలని అన్నారు. మన అధికారులు అనవసరంగా భయాందోళనలకు గురై సమాచారాన్ని దాచి పెట్టాల్సిన అవసరం లేదని అన్నారు. ఆర్టిఐ చట్టం అమలులో ప్రపంచంలో భారతదేశం మొదటి స్థానానికి చేరుకోవాలని మన దేశంలో తెలంగాణ రాష్ట్రం ప్రథమంగా సమాచార హక్కు చట్టం అమలు చేసే దిశగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సమాచార హక్కు చట్టం కమీషనర్ భూపాల్ మాట్లాడుతూ ఆర్టిఐ చట్టం ప్రజల్లోకి తీసుకుని వెళ్ళేందుకు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పని చేయాలని అన్నారు. సమాజంలోని ప్రతి వ్యక్తికి సమాచారం అడిగే హక్కు కల్పించిన వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. ప్రతి ప్రజా సమాచార అధికారి ఆర్.టి.ఐ. చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 2005లో భారత ప్రభుత్వం సమాచార హక్కు చట్టం మన దేశంలో తీసుకొని వచ్చిందని అన్నారు. ప్రజా సమాచార అధికారి తప్పుడు సమాచారం అందించినా, ఆలస్యం చేసినా ఆర్టిఐ చట్టం ప్రకారం ఆర్టిఐ కమీషన్ వారిపై చర్యలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు. ఆర్టిఐ చట్టం నిబంధనలు తెలుసుకొని ప్రతి అధికారి పాటించాలని అన్నారు.అనంతరం ప్రజా సమాచార అధికారులకు ఆర్టిఐ చట్టం అమలులో ఉన్న సందేహాలను అడిగి నివృత్తి చేసారు. అనంతరం ఆర్టిఐ కమిషనర్లు వివిధ శాఖలలో ఉన్న పెండింగ్ కేసులపై శాఖ అధికారుల నుండి అప్పీలను స్వీకరించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, పౌర సమాచార అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖిల్లా రోప్ వే తో పర్యాటక అభివృద్ధి..... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు

భూ నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

అక్షర కలం /ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం ఖిల్లా కు రోప్ వే నిర్మించడంతో పర్యాటకంగా జిల్లా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఖమ్మం ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు భూ నిర్వాసితులకు శుక్రవారం పట్టాలు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా కు రోప్ వే ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఖిల్లా రోప్ వే ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోతున్న నిర్వాసితులకు బల్లెపల్లి వద్ద మంచి విలువైన భూమి పట్టాలను పరిహారంగా అందిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం ప్రిన్సిపల్ ఐలయ్య.

పేద విద్యార్థులకు వరం.. పాలిటెక్నిక్ కోర్సు

పాలిటెక్నిక్ డిప్లొమా.. భవిష్యత్తుకు పునాది

ఆగస్టు 11 వ తేదీ స్పాట్ సీట్ల కేటాయింపు

సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్

ఇంజినీరింగ్: 07 ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానం..

నాగార్జునసాగర్ (అక్షర కలం ప్రతినిధి ):ఆగస్టు 1:




నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఐలయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఒకటిగా పేరుగాంచిన నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ కోర్సుల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరుతున్నారని ఆయన తెలిపారు. సాంకేతిక విద్య కున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రాబోయే రోజుల్లో ఉద్యోగ పరంగా ఎంతో ప్రాముఖ్యత గాంచిన పాలిటెక్నిక్ సాంకేతిక విద్య నిరుద్యోగ యువతీ యువకుల భవిష్యత్తుకు మార్గదర్శనం చూపిస్తుందని ప్రిన్సిపాల్ అన్నారు. నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గల సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: 07ఖాళీలు సీట్లు కు దరఖాస్తుల ఆహ్వానం వీటి కోసం ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం కల్పించిందని ప్రిన్సిపాల్ ఐలయ్య తెలిపారు.ఈ సీట్ల కోసం ఇంటర్నల్ స్లైడింగ్ ప్రక్రియ ఆగస్టు 2వ తేదీ మరియు 3వ తేదీలలో నిర్వహించబడుతుంది.అనంతరం, ఆగస్టు 5వ తేదీ నుండి స్పాట్ అడ్మిషన్ దరఖాస్తు ఫారాలు పంపిణీ చేయబడతాయి. ఆగస్టు 11వ తేదీ లోపు అడ్మిషన్ ప్రక్రియను పూర్తిచేయనున్నాము.గ్రామీణ విద్యార్థులకు వరం.. సాంకేతిక విద్య ? నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలోని ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన పాలిటెక్నిక్ కళాశాల సివిల్, ఈఈఈ,కోర్సులు అందుబాటులో ఉన్నాయి. సివిల్ ఇంజినీరింగ్: 24 సీట్లు ఎలక్ట్రికల్ఇంజినీరింగ్: 07 సీట్లు ఖాళీలు ఉన్నాయి., కోర్సులు, అందుబాటులో ఉన్నాయి.గ్రామీణ పేద విద్యార్థులకు వరంగా మారింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన ల్యాబ్‌లు, అనుభవజ్ఞులైన ప్యాకల్టీతో విద్యాబోధన ఉండడంతో నాణ్యమైన విద్యకు బాటలు పడుతున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విశేష కృషిచేస్తున్నది. నాగార్జునసాగర్ పాలిటెక్నిక్ కళాశాలఈ నేపథ్యంలో ఆధునిక టెక్నాలజీకి అనుకూలంగా, డిమాండ్ ఉన్న కోర్సులను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నది. నాగార్జునసాగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థుల సంరక్షణతోపాటు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అధ్యాపకులకు.హాజరునమోదుకు బయోమెట్రిక్ విధానాన్ని ఉపయోగిస్తున్నారు. పాలిసెట్ రాసిన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అడ్మిషన్ విధానాన్ని వివరించేందుకు ప్రతి ఏటా అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు.




# ఎరువుల దిగుమతి తగ్గించడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి..?

పొటాష్, అమ్మోనియం నైట్రేట్ స్వదేశీ నిల్వల వృద్ధి పెంపునకు ఎలాంటి ప్రోత్సాహకాలిస్తున్నారు

లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఎరువుల దిగుమతిని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. శుక్రవారం ఈ అంశం ప్రస్తావిస్తూ..పొటాషియం, అమ్మోనియం స్వదేశీ నిల్వల వృద్ధికి ప్రోత్సాహకాల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఎరువులు రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. గనులు మరియు ఖనిజాల అభివృద్ధి, నియంత్రణ ( ఎంఎండీఆర్ ) చట్టం ఆధారంగా.. ఈ ఏడాది 24వ తేదీ నాటికి గనుల మంత్రిత్వ శాఖ గ్లాకోనైట్ ( పొటాషియం ఖనిజం ) యొక్క ఏడు బ్లాకులను వేలం వేసిందని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొలాసిస్ లో 14.5 శాతం పోటాష్ ఉంటుందని, చక్కెర పరిశ్రమ నుంచి తీసుకున్న మొలాసిస్ ద్వారా 60 శాతం పొటాష్ సాగు భూమికి లభిస్తుందని, ఏడాది నుంచి దీనిపై టన్నుకు రూ.345 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు.2024 -25 బడ్జెట్లో అమ్మోనియం నైట్రేట్ పై బేసిక్ కస్టమ్ డ్యూటీ ( బిసిడి) 7.5% నుంచి 10 శాతానికి పెరిగిందని చెప్పారు. వాణిజ్య శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్( డిజిటిఆర్) దేశీయ పరిశ్రమకు ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు. సేంద్రియ ఎరువుల ప్రోత్సాహకానికి మార్కెట్ డెవలప్మెంట్ అసిస్టెన్స్ ( ఎండీఏ) రూ.1500/ ఎం టి ని ఆమోదించిందని, నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ, స్వచ్ఛ భారత్ మిషన్ తదితర విభాగాల ఆధ్వర్యంలో స్వదేశీ ఎరువుల నిల్వల పెంపకానికి రూ. 1,451 కోట్లు వెచ్చించామని, ఇందులో పరిశోధన కోసం రూ.360 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పర్యావరణ అనుకూల కొత్త పురుగుల మందుల తయారీకి, అత్యంత ప్రమాదకరమైన మందుల వాడకాన్ని ఆపేయడానికి.. యూనిడో ఫార్మ్ ప్రాజెక్టు చేపట్టినట్లు కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. వేప మరియు ట్రైకోడెర్మా, ఇతర బ్యాక్టీరియా జాతి తో తెగుళ్ల నివారణ ఎరువుల తయారీకి ప్రణాళిక రూపొందించామని వివరించారు.



# బీసీ రిజర్వేషన్ల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల వ్యతిరేక వైఖరి.

(అక్షర కలం ప్రతినిధి ):

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ విషయంలో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నాయని మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ తీవ్రంగా విమర్శించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో గీకురు రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన రాజ్యాంగం ప్రకారం జరగలేదని బిజెపి నేతలు మాట్లాడడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం అన్నారు. హైకోర్టు ఆదేశాలు, హైకోర్టు రిటైర్డ్ జడ్జి సుదర్శన్ రెడ్డి నేతృత్వంలో మరియు రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రభుత్వ ఉద్యోగులతో చేపట్టిన కులగణనను బిజెపి నేతలు రాజ్యాంగబద్ధంగా లేదనడం విడ్డూరంగా ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా, ఆర్డినెన్స్ అమలు కాకుండా అడ్డుకుంటున్నారన్నారు. గతంలో బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు అసాధ్యమని వాఖ్యానించి బీసీ రిజర్వేషన్లపై బిజెపి పార్టీ వ్యతిరేక వైఖరి బయటపెట్టారన్నారు. ప్రస్తుత కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లలో ముస్లిం రిజర్వేషన్లు కూడా ఉండడం తాము ఒప్పుకోబోమని అనడం సోయి తప్పిన మాటలకు నిదర్శనం అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలైన గుజరాత్ మహారాష్ట్ర ఉత్తరప్రదేశ్లలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లలో అగ్రవర్ణాలైనా ముస్లింలు కూడా ఉన్నారని తెలవకపోవడం విచారకరమన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు రామచంద్రరావు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు బీసీ రిజర్వేషన్లపై తలా తోక లేని విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ బిడ్డవై ఉండి కూడా ముస్లింల సాకు చూపి బీసీ బిల్లులను అడ్డుకోవాలని చూస్తే అదే బీసీ సమాజం మీ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కడతారని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ వారి ప్రభుత్వంలో స్థానిక సంస్థలలో బీసీల రిజర్వేషన్లను 34 శాతం నుండి 23 శాతానికి తగ్గించి తీరని ద్రోహం చేసిందన్నారు. గత ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న బిఆర్ఎస్ బీసీ నాయకులు ఏనాడు కూడా బీసీ రిజర్వేషన్లపై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. అగ్రకులానికి చెందిన కవిత వారి ప్రభుత్వంలో పదవులని అగ్రకులాల వారికే కట్టబెట్టి ఇప్పుడు రాజకీయ లబ్ధి కోసం బీసీలపై కపట ప్రేమ చూపిస్తుందన్నారు. బీసీల పట్ల బిఆర్ఎస్ నాయకులు ఉద్యమించేది గల్లీలో కాదని ఢిల్లీ



పార్లమెంటుపై ఒత్తిడి తేవాలన్నారు. అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు రెండు పార్టీల ప్రజాప్రతినిధులు మద్దతు ఇచ్చారన్న సంగతి మర్చిపోరాదన్నారు.
కాంగ్రెస్ పార్టీ అమలు చేయాలనుకుంటున్న బీసీ రిజర్వేషన్లలో బిజెపి, బిఆర్ఎస్ రెండు పార్టీలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలను బీసీ సభ్య సమాజం క్షమించబోదని, రాబోయే ఎన్నికలలో ఆ పార్టీలను నామరూపాలు లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఈ పత్రిక సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు శ్రీ రామోజు రాజకుమార్, రాష్ట్ర యూత్ కార్యదర్శి గందె రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, నాయకులు పెసర శ్రీనివాస్, గుజ్జుల రాజు, కూరెళ్ళ కిషోర్, అనువోజు బాలకృష్ణ చారి, కూన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన వసతి గృహం పర్యవేక్షణ.....





**హుస్నాబాద్( అక్షర కలం ప్రతినిధి) :**

జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఆదేశాల మేరకు 4 మెంబర్స్ కమిటీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని బాలికల గిరిజన వసతి గృహం లో టాయిలెట్స్, క్లాస్ రూమ్స్ , డైలీ మెను, కిచెన్ రూమ్ లను పర్యవేక్షించారు. విద్యార్థినులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ పర్యవేక్షణలో మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్, మండల వ్యవసాయ, వైద్య అధికారులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన.....





**హుస్నాబాద్( అక్షర కలం ప్రతినిధి ):**

100 రోజుల కార్యాచరణలో భాగంగా హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ ఆదేశానుసారం పట్టణంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం ఆధ్వర్యంలో 2 వ వార్డు ఎల్ఐసి రోడ్డు పరిసర ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించడం, ఇంటి యజమానులకు చెత్త విభజన పై, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్ ఐ ప్రసాద్,పర్యావరణ అధికారి రవికుమార్, వార్డ్ ఆఫీసర్లుశంకర్,భవాని,శివ, సత్తార్, బి ఎఫ్ టి సిబ్బంది అభిషేక్, జవాన్ సారయ్య, మున్సిపల్ సిబ్బంది కోటి,శేఖర్,మోహన్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారిగా జంగపెల్లి వెంకటనర్సయ్య.....

**(అక్షర కలం ప్రతినిధి ):**



జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారిగా.. పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. జంగపెల్లి వెంకటనర్సయ్య గారిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఓయూ జేఏసీ వైస్ ఛైర్మన్ లిగంపల శ్రీనివాస్, వారు మాట్లాడుతూ ఇంకా ఉన్నతమైనటువంటి పదవులు అధిరోహించాలని రాష్ట్రస్థాయి దేశస్థాయిలో అత్యున్నత క్రీడాకారులను తయారు చేయాలని వారు అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీ రిపోర్టర్ జనగోని యాదగిరి, కంటె రాజు..పాల్గొన్నారు.

# డైరీ పార్లర్ ప్రారంభం.....

**అక్షర కలం ప్రతినిధి:**

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి గారి సారథ్యంలో 100 రోజుల్లో 100 డెయిరీ పార్లర్ల ప్రారంభమే లక్ష్యంగా కోఠి మెడికల్ కళాశాల ప్రాంగణంలో విజయ తెలంగాణ కేఫ్ను సంస్థ %వీణ% చంద్ర శేఖర్ రెడ్డి గారు, డెయిరీ అధికారులు, కేఫ్ నిర్వాహకులు శ్రీనివాస్ గారితో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ లిగుత్తా అమిత్ రెడ్డి





# ప్రజా సమస్యలపై పోరాటం సాగిద్దాం.....

**అక్షర కలం / ప్రతినిధి :**

ఈ రోజు అక్కన్నపేట మండల కేంద్రంలో,దుర్గమ్మ గుడి మర్రిచెట్టు ఆవరణలో లో బీజేపీ మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన సంఘటన సంరచన అభియాన్ కార్యక్రమము నిర్వహించుకోవడం జరిగిందిలిఅక్కన్నపేట మండల అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో ఉన్న 43 బూత్ కమిటీల కార్యవర్గ ల లిస్ట్ %డ% క్రియశిలా సభ్యత్వ జాబితా తో పాటుగా అక్కన్నపేట మండల బీజేపీ దాని అనుబంధ 7మోర్చా ల కార్యవర్గల కు ఆసక్తి గల నాయకుల పేర్లను సమావేశం లో తీసుకొని జిల్లా పార్టీ కీ పంపించడం జరిగింది, జిల్లా పార్టీ ఆమోదం తో ఈ నెల లోపు పూర్తిస్థాయి కార్యవర్గనీ ప్రకటించుకొని మండలం లో బీజేపీ పార్టీ నీ బలోపేతం చేసుకుంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానులు గెలుపుంచూకునేందుకు ప్రజా సమస్యల పై పోరాటం సాగిస్తామని ఈ సమావేశం లో నిర్ణచుకున్నాం. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జడ్పిటిసి మండల కన్వీనర్ గొల్లపల్లి వీరాచారి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్ణకంటి నరేష్. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ .బీజేపీ నాయకులు మోహన్ . తిరుపతి నాయక్. మాజీ సర్పంచ్లు



భానోత్ రవీందర్ .సందబోయిన కుమార్., మాలోత్ రాజ్ కుమార్.,జంగపల్లి శ్రీనివాస్. చందుపట్ల నాగరాజు. తీగల శ్రీనివాస్ గౌడ్. ఎరుకల లింగయ్య గౌడ్ కుంట సప్నారెడ్డి. సన్ సంతోష్. మేకల బాబురావు శ్రీధర్ రెడ్డి. సమ్మిరెడ్డి . అనిల్. రైనా నాయక్. కళ్యాణ్ విష్ణు. జగదీశ్వర చారి. ప్రభాకర్ రెడ్డి. రమేష్. లక్ పతి. సంజీవరెడ్డి %ఎ%. కుమార్.%ఎ%. స్వామి .సత్యనారాయణ. దారుణ రాజు. జయంత్. నరేష్.ఆవుల కుమార్. సాయిలు. లక్ష్మారెడ్డి .రాజిరెడ్డి. పంగ శ్రీనివాస్ రెడ్డి . వంగల శ్రీనివాస్ రెడ్డి.చొక్కా రెడ్డి. జిల్లా కనకయ్య యాదగిరి చొప్పరి కుమార్.వివిధ బాధ్యత లో వున్నా బీజేపీ శ్రేణులు,32గ్రామల నాయకులు %డ%కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిపాలపై అవగాహన.....





**(అక్షర కలం ప్రతినిధి ):**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ సంయుక్తంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూర్యాపేట ప్రసూతి విభాగం లో శుక్రవారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని దయానందరాణి మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలో ఇచ్చే పాలను ముర్రుపాలని, ఈ పాలను బిడ్డకు మొదటి టీకా గా అభివర్ణిస్తారని, వీటి ద్వారా బిడ్డకు అధిక రోగ నిరోధక శక్తి అందజేయబడుతుందని తెలియజేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ శ్రవణ్ మాట్లాడుతూ ఒక తల్లికి మాతృత్వం అనేది బిడ్డకు పాలు ఇవ్వడంలోనే ఉన్నదని,ఇటువంటి తల్లిపాలను ఎటువంటి అపోహలకు తావు లేకుండా బిడ్డలకు తప్పకుండా అందించాలని అవి బిడ్డ ముందు భవిష్యత్తుకు ఎంతో ఆవశ్యకమని తెలియజేశారు. సీనియర్ పెడియాట్రిషియన్ శ్రీకాంత్ మాట్లాడుతూ మొదటి ఆరు నెలలు బిడ్డకు తల్లిపాలు మాత్రమే అందించాలని వాటిలో బిడ్డకు కావాల్సిన పోషక పదార్థాలు సమపాలనలో అందించబడుతాయని, డబ్బాపాలను వినియోగించడం తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్లు, హాస్పిటల్స్ స్టాఫ్ నర్స్ లు మరియు అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి.ఐ- సిఐటీయు...

**(అక్షర కలం ప్రతినిధి ):**

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారుశుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో రాడ్ బైండింగ్ బ్యాచ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మాణ రంగంలో 18 రకాల కార్మికులు పనిచేస్తున్నారని వారికి ప్రభుత్వం అనేక సంవత్సరాల కార్మికుల పోరాట ఫలితంగా ఏర్పాటుచేసిన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు లేబర్ ఆఫీసులో అధికారులు ఉద్యోగుల పోస్టులు ఖాళీలు ఉండడం ద్వారా కార్మికులకు అందవలసిన సంక్షేమ పథకాలు సకాలంలో అందడం లేదని అన్నారు వెంటనే ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు సంక్షేమ బోర్డు ద్వారా 50 సంవత్సరాలు నిండిన కార్మికులందరికీ నెలకు 9000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రమాద బీమా ఆరు లక్షల నుండి పది లక్షలకు పెంచాలని వివాహ ప్రసూతి కానుకలు 30 వేల నుండి లక్ష రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు కార్మికుల పిల్లల విద్యాభివృద్ధి కోసం స్కాలర్షిప్లు ఇవ్వాలని కార్మికులకు బైకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు బ్యాచ్ వర్కర్ల కూలి రేట్లు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచుకోవడానికి సంఘటితంగా ఏర్పడి యూనియన్ ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు తాడోజు నాగాచారి ఏ రాజు కార్యదర్శి కారం స్వామి కోశాధికారి సింగం పిచ్చయ్య ఉపాధ్యక్షులు తిరుపారి సైదులు, సహాయ కార్యదర్శి మేడిశెట్టి సతీష్ కార్యవర్గ సభ్యులు కత్తుల శంకర్ కొత్తపెల్లి గోవిందు సతీష్ దొరేపల్లి సైదులు చింత అనిల్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సలివోజు సైదాచారి, అద్దంకి నరసింహ, ఎస్కే మదర్, నాగేంద్ర చారి, మహమ్మద్, రాజేష్, కత్తుల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.







# బడిలో గ్రంథాలయ పుస్తకాలు చదివిద్దాం!

## పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం!!



**( అక్షర కలం ప్రతినిధి):**

తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్,మరో గ్రంథాలయోద్యమ ప్రచారకులు విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ కస్తూరి ప్రభాకర్ సార్ గారు విద్యార్థుల్లో మానవీయ సాహిత్య సాంస్కృతిక విలువల్ని పుస్తక పఠానాన్ని పెంచడానికి బడి బీరువాల్లో ఉన్న పుస్తకాలను బయటకు తీసి రీడింగ్ చదివించే ఏర్పాటు చేసి నిరంతరం చదివించడం ద్వారా వాళ్లలో ప్రశ్నించే స్వభావాన్ని పెంచాలని అన్నారు. విద్యార్థుల పెరుగుతున్న అపసవ్య అనైతిక హింసాత్మక ధోరణులు అద్భుతమైన కథల ద్వారా చదివించడం చెప్పడం పరిచయం చేయడం ద్వారా వాళ్లలో మానవీయ నైతిక విలువలని పెంపొందించవచ్చని, అందుకోసం ప్రతి పాఠశాల నిరంతరం పాఠ్య పుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదివించాలన్నరు. కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఇప్పుడు అన్ని పాఠశాలలు దాదాపు ఇంగ్లీష్ మీడియం లో ఉండడం వలన తెలుగు భాషలో వెనుకబడుతున్నారని గ్రంథాలయాల ద్వారా వారిలో తెలుగు భాష పట్ల అభిరుచి ఆసక్తి కలిగించవచ్చని పలువురు అభిప్రాయపడ్డారు కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ శ్రీ నరేందర్ రెడ్డి గారు దూదియా నాయక్ గారు పలువురు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జీవితంపై ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలి....

**హుస్నాబాద్ (అక్షర కలం ప్రతినిధి ):**



కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా హుస్నాబాద్ బాలుర జెడ్పి హై స్కూల్లో విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన హుస్నాబాద్ ఏఎస్ఐ మణెమ్మ, హుస్నాబాద్ షీటీమ్ బృందం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంపై ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని,అన్ని సమస్యలకు పరిష్కారం విద్యనే,చదువు సంస్కారం ఉంటే ఎక్కడైనా బతకవచ్చని తెలుపుతూ సోషల్ మీడియా,మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు, గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్, అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే. వాసుదేవరెడ్డి, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ కెనరా బ్యాంకు ను తరలించొద్దు...బ్యాంకు ఖాతాదారులు

**నాగార్జునసాగర్, (అక్షర కలం ప్రతినిధి: ఆగస్టు,1:**

నందికొండ మునిసిపాలిటీ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో ఉన్న కెనరా బ్యాంకును సాగర్ నుంచి తరలించవద్దని బ్యాంకు ఖాతాదారులు కోరుతున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా నాగార్జునసాగర్ హిల్ కాలనిలో సాగర్ ప్రజలకే కాకుండా సాగర్ చుట్టుపక్కల ఉన్న గ్రామాల, తండాల రైతులకు సేవలు అందించిన కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియా కు తరలించడానికి రంగం సిద్ధమైంది. ఈ విషయాన్ని నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యాలయంలో కూడా తెలియచేస్తూ ప్రస్తుతము కెనరా బ్యాంకు ఉన్న భవనాన్ని త్వరలోనే అప్పగిస్తామని తెలియజేసినట్లుగా తెలుస్తుంది. గత రెండు మూడు నెలల క్రితమే ఈ విషయం వెలుగులోకి వచ్చిన ఖాతాదారుల నుండి నిరసనలు రావడంతో ఆగిపోయింది. కాగా శుక్రవారం నాడు సాగర్ లోని కెనరా బ్యాంకు ను అనుముల మండలం హాలియాలోకి తరలిస్తున్నట్టుగా బ్యాంకు బయట గోడలకు నోటీస్ బోర్డ్ ను అతికించారు. దీంతో బ్యాంకు వినియోగదారులు, ఖాతాదారులు తమ ఆర్థిక లావాదేవీలు చేయాలంటే సాగర్ నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న హాలియాకు వెళ్లాలా అని ఆందోళన చెందుతున్నారు. వేల మంది ఖాతాదారులు ఉన్న నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు ను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ బ్యాంకులో చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, సాగర్లోని ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు గత కొన్ని సంవత్సరాలుగా ఖాతాదారులుగా ఉండి సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకును తరలిస్తురని తెలుసుకొని ఆందోళన గురవుతున్నారు. సాగర్ నుండి కెనరా బ్యాంకును హాలియా కు తరలించడం కంటే హాలియా లోనే మరో కొత్త బ్రాంచ్ ని కెనరా బ్యాంక్ వారు ఏర్పాటు చేసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్న కెనరా బ్యాంకు ను సాగర్ నుంచి తరలించవద్దని స్థానిక ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేయనున్నట్లుగా రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు తెలిపారు.



# మానవసేవయే.. మాధవసేవ....

# మున్సిపల్ కమిషనర్ మల్లేశం

### ఆర్థికంగా ఉన్నవారు నిరుపేదలను ఆదుకోండి...

### గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

### గాంధీజీ ఫౌండేషన్ వారి 20వ నెల సరుకుల పంపిణీ

### ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం








**అక్షర కలం/ ప్రతినిధి:**

రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శుక్రవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 20వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం లు హాజరై వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఆర్థికంగా ఉన్న మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మున్సిపాలిటీ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ అరవింద రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్ , పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం బిసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో జాప్యం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం :

### తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్.



**హైదరాబాద్: ( అక్షర కలం ప్రతినిధి):**

కేంద్రం బిసి రిజర్వేషన్ల బిల్లు ఆమోదంలో జాప్యం చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో బీసీలకు రాజకీయ, విద్య, ఉపాధి రంగాల్లో సమగ్ర హక్కులు అందించాలంటే రిజర్వేషన్లు అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అంశంలో బీజేపీ వాదన అసంబద్ధమని, ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ విషయంలో స్పష్టమైన వైఖరి ప్రకటించకపోవడాన్ని విమర్శించారు. ఈ నెల 2న సోమాజిగుడ ప్రెస్ క్లబ్ లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో బీసీ సంఘాల నేతలు, మేధావులు, పౌరసంఘాల ప్రతినిధులు పాల్గొని, బీసీలకు న్యాయమైన రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాల్సిన విధానాలపై చర్చ జరగనుందని తెలిపారు. ఈ సమావేశంలో టి.జె.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస, ప్రధాన కార్యదర్శులు నిజ్జన రమేష్, గోపగాని శంకర్ రావు, బీసీ సెల్ కన్వీనర్ జశ్వంత్ కుమార్, హైదరాబాద్ నగర అధ్యక్షుడు ఎం. నరసయ్య, భద్రాద్రి ఆంజనేయులు, ఆకుల శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్‌స్టేషన్ లోని అన్ని యూనిట్లు పూర్తి,...







పాటించే ప్రోటోకాల్ ను పై చార్ట్ లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు ప్రోటోకాల్ అప్డేట్ చేయాలని, పాఠశాల ఆస్పత్రుల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని యూనిట్లను నిర్దేశించిన ప్రకారం డిసెంబర్లో గా పూర్తి చేసి వచ్చే సంవత్సరం జనవరి ,ఫిబ్రవరి నాటికి అనుకున్న స్థాయిలో విద్యుత్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్ర జెన్కో సిఎండి డాక్టర్ హరీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వైటీపీఎస్ ప్రస్తుత పరిస్థితిని వివరించారు.వైటీ పీఎస్ కు సంబంధించి రెండు యూనిట్లను పూర్తి చేయడం జరిగిందని, స్టేజి -2లో ఉన్న మూడు యూనిట్లు ఇదివరకే నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని, కంట్రోల్ యూనిట్లు, రైల్వే లైన్, ఇతర పనులపై ఆయన వివరాలు తెలియజేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ వై టి పి ఎస్ లోని యూనిట్ వన్ ద్వారా 800 మెగావాట్ల విద్యుత్తు అందించే యూనిట్ ను జాతికి అంకితం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. జనవరి 21 2025 న రెండవ యూనిట్ ను జాతికి అంకితం చేశామని, స్టేజ్ వన్ లోని అన్ని యూనిట్లు

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కమల్లు.....

**అక్షర కలం/ ప్రతినిధి :**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని స్టేజ్ -1 లోని 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన ఒకటవ యూనిట్ ను జాతికి అంకితం చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ,ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్క మల్లు 970 కోట్ల రూపాయల






వ్యయంతో వైటీపీఎస్ లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేసిన ఉప ముఖ్యమంత్రి.హాజరైన రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,రాష్ట్ర సీనియర్ అధికారులుఈ డిసెంబర్ చివరి నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని అన్ని యూనిట్లను పూర్తిచేసి 2026 జనవరి నుండి పూర్తిస్థాయిలో విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కమల్లు తెలిపారు. ఇందుకుగాను నిర్దేశించిన క్యాలెండర్ ప్రకారం పని చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇదివరకే రూపొందించిన క్యాలెండర్ ను తూ.చా తప్పకుండా పాటించాలన్నారు. శుక్రవారం ఆయన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అట్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లతో కలిసి నల్గొండ జిల్లా, దామరచర్ల మండలం, వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన స్టేజ్ -1 లోని ఒకటవ యూనిట్ జాతికి అంకితం చేశారు. అంతేకాక 970 కోట్ల రూపాయలతో వై టి పి ఎస్ ఆవరణలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే వనమహోత్సవం కింద మొక్కలు నాటారు. అనంతరం వైటిపిఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా అన్ని యూనిట్ల ద్వారా విద్యుత్ అందించేందుకు వైటిపీఎస్ అధికారులు పనులను ప్రాధాన్యత క్రమంలో విభజించుకోవాలన్నారు .సంవత్సర కాలంలోనే స్టేజ్ వన్ లోని రెండు యూనిట్లను పూర్తి చేసి విద్యుత్ అందించడం పట్ల ఆయన వైటీపీఎస్ అధికారులు, సిబ్బందిని అభినందించారు . డిసెంబర్లో గా అన్ని యూనిట్లను పూర్తి

అన్ని సౌకర్యాలు బాగున్నాయనే విధంగా అభివృద్ధి చేయాలని ,అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ,ఆస్పత్రులు నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు జరిగేలా చూడాలని చెప్పారు. పవర్ ప్లాంట్ ఆవరణలోని డిఏవి పాఠశాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల ను పవర్ ప్లాంట్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కూడా పనికొచ్చే విధంగా ఆసుపత్రి నిర్మాణం, అంబులెన్స్ ఏర్పాటు చేయాలన్నారు. బొగ్గు లారీలు ,బూడిద లారీలతో రోడ్లు దెబ్బతిన్న కారణంగా సిసి రోడ్లను మంజూరు చేయడం జరిగిందని ,యుద్ధ ప్రాతిపదికన సిసి రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఇందుకు సంబంధించి నష్టపరిహారం ,భూసేకరణకు సంబంధించిన పనులు సైతం వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలోనే విష్ణుపురం డబుల్ రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, అయితే ఇప్పటివరకు పనులు పూర్తికాలేదని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. 93 కిలోమీటర్ల డబుల్ లైన్ రైల్వే పనులకు సరైన నిధులు కేంద్ర ప్రభుత్వం నుండి రానందున ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు . రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రహదారుల పూర్తికి 280 కోట్ల రూపాయలు మంజూరు చేయడమే కాక క్లియరెన్స్ ఇచ్చినట్లు తెలిపారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసినప్పటికీ సామాజిక బాధ్యతగా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రాజెక్టు నుండి ఎలాంటి సహకారం అందించడం లేదని తెలిపారు. రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సిఎస్ఆర్ కింద నిధులు విడుదల చేశామని, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన

పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా ,స్టేజి- 2 కు సంబంధించిన యూనిట్లలో టార్గెట్ ఏర్పాటు చేసుకొని, డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు జనవరి 26 నుండి పూర్తిగా అంకితం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు వైటిపిఎస్ కు సంబంధించిన పర్యావరణ అనుమతులను క్లియరెన్స్ తీసుకురాక పోవడం వల్ల రెండు సంవత్సరాలు ప్రాజెక్టు పనులు ఆలస్యం అయ్యాయని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక సమయాన్ని నిర్దేశించుకొని అనుకున్న కార్యాచరణ ప్రకారం సంవత్సరం, నెల, వారానికి చేయాల్సిన పనులపై క్యాలెండర్ ప్రకారం ముందుకు వెళ్లి సంవత్సర కాలంలోని రెండు యూనిట్లు పూర్తి చేయడమే కాక, ఈ డిసెంబర్ నాటికి తక్కిన యూనిట్లు పూర్తి చేసేందుకు ముందుకు వెళుతున్నట్లు తెలిపారు .విద్యుత్ యూనిట్ పనులు ఆలస్యం కావడం వల్ల ప్రజలపై పడే భారాన్ని తగ్గించాలని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. విద్యుత్ ఉత్పదనతో పాటు, వైటిపిఎస్ లో అన్ని వసతులు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాల ఏర్పాటు, చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రి, అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేస్తున్నామని, సిబ్బందికి క్వార్టర్స్ కట్టిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. రహదారులు దెబ్బ తినకుండా సిసి రోడ్డు పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. భూములు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం పరిహారాన్ని గాలికి వదిలేస్తే తాము ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించి ఉద్యోగాలు, పునరావాస కల్పన చేస్తున్నమని, పులిచింతల కింద చిట్యాల మండలంలో నష్టపోయిన రైతులకు కూడా ఉద్యోగాలు ,పరిహారం అందజేస్తున్నట్లు వెల్లడించారు. శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ ,నెల్లికంటి సత్యం, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, హైడల్ డైరెక్టర్



చేసి జనవరి 1 ,2026 నుండి. పూర్తి స్థాయిలో విద్యుత్ అందించేలా సమయాన్ని, అన్ని జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి ప్రోటోకాల్ ను పాటించాలని ,అంతేకాక యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్లో

తర్వాత 10 కోట్ల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. వై టి పి ఎస్ లోని అన్ని విభాగాలలో లాగ్ బుక్ ఆన్లైన్లో నమోదు తప్పనిసరిగా చేయాలని, ప్రతి ఉద్యోగి కార్డుతోనే యాక్సెస్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, అన్ని యూనిట్ల లో

బాలరాజు, కోల్ డైరెక్టర్ నాగయ్య, థర్మల్ డైరెక్టర్ వై. రాజశేఖర్ రెడ్డి ,జెన్కో సివిల్ డైరెక్టర్ అజయ్, జెన్కో హెచ్ఆర్ డైరెక్టర్ వి. కుమార్ రాజు తోపాటు, వైటీపీఎస్ పర్యవేక్షక ఇంజనీర్, తదితరులు, పాల్గొన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955